తిరుమల తిరుపతి దేవస్థానములు

సప్తగిరి

సచిత్రమాసపత్రిక


సెప్టెంబరు 2015 వెల రూ.5/-



తిరుమల

శ్రీవేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

16-09-2015 నుండి 24-09-2015 వరకు



గోదావరి పుష్కరాల దృశ్యమాలిక



నానాదిక్కుల నరులెల్లా
వానలలోననె వత్తురు గదలి

సతులు సుతులుఁబరిసరులు బాంధవులు
హితులు గొలువఁగా నిందరును
శతసహస్ర యోజనవాసులును
వ్రతములతోడనె వత్తురు గదలి

ముడుపులు జాళెలు మొగిఁదలమూఁటలు
కడలేని ధనముఁ గాంతలును
కడుమంచిమణులు కరులుఁదురగములు
వడిగొని చెలఁగుచు వత్తురు గదలి

మగుట వర్ధనులు మండలేశ్వరులు
జగదేకపతులుఁ జతురులుఁ
తగు వేంకటపతి దరుశింపంగా బహు
వగల సంపదల వత్తురు గదలి

(11-134)

భక్తజనులందరు బంధువులతో
ముడుపులు, కానుకలతో
చాల దూరం నుండి శ్రమకోర్చి,
నియమ నిష్ఠలతో
శ్రీవారి ఉత్సవాలకు వస్తారు.
సామాన్య ప్రజలే కాదు.
రాజులు, చక్రవర్తులు, సార్వభౌములు,
జగదేకపతులు ఇలాగ
ఒక్కరేమిటి ఆబాల గోపాలం శ్రీ వేంకటేశుని
దర్శించడానికి వానలలోనే కదలివస్తారని
అన్నమయ్య వర్ణించిన కీర్తన ఇది.

మీ మాట

ప్రత్యక్షంగా

జూన్ నెల పత్రికలో వచ్చిన అన్నిచిత్రాలు చాలా బాగున్నాయి. ప్రత్యక్షంగా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని చూచిన అనుభూతి, ఆనందం కలిగింది. ఇందులోని వ్యాసాలు ఎంతో బాగుంటున్నాయి.

– మునగ కోటేశ్వరరావు, నల్లపాడు

పరవశించాం

జూన్ నెల పత్రిక ముఖచిత్రం మూడు కవచాలతో ఉన్న శ్రీనివాసునిచూచి పరవశించాం. ఇందులోని అన్ని వ్యాసాలు తెలియని విషయాలను తెలియజేస్తున్నాయి. మధ్యపేజీలలో ఉన్న వసంతోత్సవ చిత్రాలు ప్రత్యక్షంగా చూస్తున్న అనుభూతిని కలిగించింది. ఇటువంటి మంచి విషయాలు సప్తగిరి మాసపత్రికలో ప్రతినెలా రావాలని కోరుకుంటున్నాం.

– సూర్యప్రకాశరావు, నర్సరావుపేట

2015, అక్టోబరు నెలలో తిరుమల తిరుపతి దేవస్థానముల ఉత్సవ విశేషాలు

13	శరన్నవరాత్రి ప్రారంభం, శ్రీవేదాంత దేశికుల ఉత్సవారంభం, శ్రీపద్మావతి తాయార్ల నవరాత్రి ఉత్సవారంభం
14	తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవ ప్రారంభం
18	శ్రీవారి నవరాత్రి గరుడోత్సవం
19	తిరుమల శ్రీవారి నవరాత్రి సువర్ణ రథరంగ డోలోత్సవం
21	దుర్గాష్టమి, తిరుమల శ్రీవారి నవరాత్రి రథోత్సవం
22	విజయదశమి
23	తిరుమల శ్రీవారి బ్యాక్‌సవారి ఉత్సవం

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవ క్రమము

తేది	వారము	పగలు ఉత్సవములు	రాత్రి ఉత్సవములు
13-10-15	మంగళ	–	సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం
14-10-15	బుధ	వజ్రకవచాద్యాభరణములతో బంగారు తిరుచ్చిఉత్సవం	పెద్దశేషవాహనం
15-10-15	గురు	చిన్నశేషవాహనం	హంసవాహనం
16-10-15	శుక్ర	సింహ వాహనం	ముత్యపుపందిరి వాహనం
17-10-15	శని	కల్పవృక్షవాహనం	సర్వభూపాలవాహనం
18-10-15	ఆది	పల్లకీలో మోహినీ అవతారోత్సవం	గరుడవాహనం
19-10-15	సోమ	హనుమద్వాహనం	సా॥ వసంతోత్సవం, పుష్పకవిమానం గజవాహనం
20-10-15	మంగళ	సూర్యప్రభవాహనం	చంద్రప్రభవాహనం
21-10-15	బుధ	స్వర్ణ రథోత్సవం	అశ్వవాహనం
22-10-15	గురు	పల్లకీ ఉత్సవం, తీర్థవారి అవభృథోత్సవం, చక్రస్నానం	తిరుచ్చి ఉత్సవం

సప్తగిరి

తిరుమల తిరుపతి దేవస్థానముల సచిత్ర మాసపత్రిక

సంపుటి : 46 సెప్టెంబరు, 2015 సంచిక : 4

website : www.tirumala.org, www.tirupati.org

24 గంటలు పనిచేసే
తిరుమల తిరుపతి దేవస్థానముల
కాల్ సెంటర్ ఫోన్ నెం.
0877 - 2277777, 2233333

ఈ సంచికలోని రచయితలఅభిప్రాయాలు వ్యక్తిగతమైనవి. ప్రధానసంపాదకుడుగాని, తిరుమల తిరుపతి దేవస్థానంగాని వాటికి బాధ్యత వహించరు.

ముఖచిత్రం : శ్రీదేవి భూదేవేరులతో తిరుమల శ్రీవారు
చివరిపుట : శ్రీభూవరాహ స్వామి

వేంకటాద్రిసమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన ।
వేంకటేశసమో దేవో న భూతో న భవిష్యతి ॥



శ్రీనివాసుని చరణాలే శరణం

గౌరవ సంపాదకుడు :
డా॥ డి. సాంబశివరావు, ఐ.ఏ.ఎస్.,
కార్యనిర్వహణాధికారి, తి.తి.దేవస్థానములు.

ప్రచురణకర్త-ప్రధాన సంపాదకుడు :
డా॥ సి.శైలకుమార్

సంపాదకుడు : డా॥ కె.రాధారమణ
ఉప సంపాదకురాలు : డా॥ అల్లాడి సంధ్య
ముద్రాపకురాలు : యమ్.గౌతమి, యమ్.బి.ఎ.,
ఉప కార్యనిర్వహణాధికారి,
(ప్రచురణలు & ముద్రణాలయం)
ప్రెస్ మేనేజరు, తి.తి.దే., తిరుపతి
డి.టి.పి. : ప్రధాన సంపాదకులవారి
కార్యాలయం, తి.తి.దే., తిరుపతి
వర్ణ చిత్ర పుటలు : పి.శివప్రసాద్

వివరాలకు :
ప్రధాన సంపాదకుడు,
సప్తగిరి, తి.తి.దేవస్థానములు,
తిరుపతి - 517 507.
ఫోను : 0877-2264543, 2264359

సప్తగిరి మాస పత్రిక

విడి ప్రతి : రూ. 5/-
సం॥ చందా : రూ. 60/-
జీవిత చందా : రూ.500/-
విదేశాలకు సం॥చందా : రూ. 850/-

సంపాదకీయం

వార్షిక బ్రహ్మోత్సవం

వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన

బ్రహ్మాండంలో ఎక్కడా వేంకటాద్రికి సమానమైన స్థానం లేదు. కలియుగ వైకుంఠం ఇది. ఆదిదేవుడు సర్వాధిదేవుడు, వేదవేద్యుడు అయిన ఆ శ్రీమన్నారాయణుడు కోరికోరి ముచ్చటపడి వెలసిన శిఖరం ఇది. పరమపావన పుణ్యక్షేత్రం ఇది. వేంకటాద్రిని దర్శిస్తేనే చాలు పాపాలు పటాపంచలై పునీతమౌతుంది జన్మ.

అంతటి పవిత్రమైన తిరుమల శిఖరాగ్రాన అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన వేంకటేశ్వరుడికి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఆయన సన్నిధానంలో అనుక్షణం జరుగుతునే ఉంటుంది ఉత్సవం. కాని ఇది సర్వోత్కృష్టమైన బ్రహ్మోత్సవం.

సృష్టికర్త బ్రహ్మ తానే అంకురార్పణ చేసి ముందు నిలిచి జరిపే ఉత్సవం. ముక్కోటి దేవతలు ముదమార ఇలకు దిగివచ్చి కలియుగ వైకుంఠంలో కొలువుదీరే ఉత్సవం. వారందరు అదృశ్యంగా ఉండి శ్రీనివాసుని ఉత్సవ దృశ్యాలను ఆశ్చర్యంతో ఆనందంతో తిలకించే ఉత్సవం. మానవులు దేవతలు కలిసి పరమాత్ముడికి జరిపే పవిత్ర ఉత్సవం.

ఒక్కసారి దర్శిస్తే తరిస్తుంది జన్మ, ఒక్కసారి కీర్తిస్తే నశిస్తుంది కర్మ.

ఈసారి స్వామివారికి రెండు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. సెప్టెంబరు నెలలో వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబరులో నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.

తిరుమలలో ఎటు విన్నా వేదఘోష వినిపిస్తుంది. ప్రతి చెట్టు, పిట్టకూడ నారాయణ నామజపమే చేస్తుంటాయి. అంగరంగ వైభవంగా అలంకరణలు శేషవాహనం ఆదిగా ఆ ఆదిపురుషుడికి నిత్యం రకరకాల వాహనాలలో ఊరేగింపులు జరుగుతాయి.

ఎటువిన్నా గోవిందనామం ఎటుచూసినా నారాయణరూపం తిరుమల వైకుంఠ ప్రతిరూపం. ఆర్తితో ఆ వేంకటమూర్తిని తిలకిస్తే జీవితానికి స్ఫూర్తి కలుగుతుంది. అంతేకాక విశ్వరథచోదకుడు అధిరోహించిన రథాన్ని ముందుకు నడిపే భాగ్యం మనకు లభిస్తుంది. అందుకే అందరం తిరుమల చేరుకోవాలి. అంబరాన్ని అంటే బ్రహ్మోత్సవ సంబరాల్లో మనమూ భాగస్వాములం కావాలి.

స్వామికి ఆత్మను నైవేద్యం చేసి అర్పించుకోవాలి.

ఈ బ్రహ్మోత్సవాలలో శ్రీవారిని దర్శించుకోవటానికి విచ్చేసే భక్తులందరికీ అన్ని సౌకర్యాలు కల్పించటానికి తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. భక్తులుకూడ దేవస్థానంతో సహకరించాలి. జన్మ లభించినందుకు, ప్రాణశక్తి పరమాత్ముడు ప్రసాదించినందుకు పరుగుపరుగున తిరుమల చేరుకుందాం. మాధవుడికి జరిగే బ్రహ్మోత్సవాలలో బ్రహ్మ ప్రక్కన పీట మానవుడిదని చాటుకుందాం.

కన్నులున్నందుకు వెంకన్నను దర్శిద్దాం నోరున్నందుకు గోవిందనామం కీర్తిద్దాం.

దేవతలతో పాటు మనము గొంతు కలిపి **'వేంకటేశ సమో దేవో, న భూతో న భవిష్యతి'** అంటూ వినమ్రంగా ప్రణమిల్లుదాం!

శ్రీవారి బ్రహ్మోత్సవాలు

డా॥ అద్దంకి శ్రీనివాస్, రీసెర్చ్ ఆఫీసర్,
కేంద్రీయవిశ్వవిద్యాలయం, హైదరాబాదు, 9848881838

**వినా వేంకటేశం ననాథో ననాథః।
సదా వేంకటేశం స్మరామి స్మరామి
హరే వేంకటేశ ప్రసీద ప్రసీద
ప్రియం వేంకటేశ ప్రయచ్ఛ ప్రయచ్ఛ॥**

అని భక్తులందరూ వేడుకొనే దైవం, కలియుగ వైకుంఠంగా ప్రఖ్యాతి పొందిన తిరుమలలో భక్తులను అనుగ్రహించుటకై వెలసినదైవం శ్రీ వేంకటేశ్వరుడు.

కొండలలో నెలకొన్న కోనేటి రాయడిని దర్శించే భక్తులకు నిత్యమూ కల్యాణమే. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాన్ని అనుసరిస్తూ వేంకటేశ్వర ఆవిర్భావాన్ని పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు జరిపే ఈ బ్రహ్మోత్సవాల్ని తిలకించడానికి అశేష భక్త సందోహం తండోపతండాలుగా తరలి వస్తుంది.

వేంకటేశ్వరుడు

వేంకటశబ్దానికి పాపాలను దహించేదని, దానికి ఈశ్వరుడు కాబట్టి వేంకటేశ్వరుడని అర్థం. 'వేం' అంటే అమృతశక్తి బీజమనీ, 'కట' అంటే ఐశ్వర్యమనీ అర్థాలున్నాయి. మోక్షాన్ని ఆనందాన్ని కలిపి అందించే దివ్యక్షేత్రమే వేంకటాచలం అందుకే --

**వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన।
వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి।**

అని అంటారు. అనగా వేంకటాద్రితో సమానమయిన స్థానం ఈ బ్రహ్మాండంలో లేదని, వేంకటేశ్వరునితో సమానమైన దైవం నభూతో నభవిష్యతి అని అర్థం.

శ్రీ వేంకటాచలం పరమ పావన క్షేత్రంగా ప్రసిద్ధి వహించింది. ఇచట స్వామి



శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా

తిరుమల శ్రీనివాసుని ఉత్సవాలు



తిరుమల శ్రీనివాసస్వామివారికి ఏడాది పొడవునా 1) నిత్యోత్సవాలు 2) వారోత్సవాలు 3) మాసోత్సవాలు 4) వార్షికోత్సవాలు లేదా సంవత్సరోత్సవాలు ఇలా నాలుగు విధాలుగా అత్యంత వైభవంగా జరుగుతాయి.

నిత్యోత్సవాలు

తిరుమలలో ప్రతిరోజు తెల్లవారు జామున సుప్రభాతం మొదలు రాత్రి ఏకాంతసేవ వరకు శ్రీస్వామివారికి ఎన్నో సేవలు, ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇలా ఒక రోజులో జరిగే వాటిని 'నిత్యోత్సవాలు' అంటారు.

ప్రతిపుటలోని శ్రీనివాసుని ఉత్సవ వివరాలన్నీ, శ్రీ జూలకంటి బాలసుబ్రహ్మణ్యం గారి "శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవాలు" (తి.తి.దే.) పుస్తకం నుండి స్వీకరించబడినవి.

సుప్రభాతం



తిరుమలలో శ్రీస్వామి వారికి జరిగే తొలిసేవ సుప్రభాతం. శయన మండపంలో పట్టుపానుపుపై శయనించి వున్న శ్రీనివాసప్రభువును మేల్కొల్పడమే సుప్రభాతం అంటారు.

ప్రతిరోజు తెల్లవారు జామున బంగారు వాకిలి ముందు ఆచార్య పురుషులు "కౌసల్యా సుప్రజారామ..." అంటూ సుప్రభాత శ్లోకాలను పఠిస్తూ వుండగా అదే సమయంలో తాళ్లపాక అన్నమయ్య వంశీయులు ఒకరు "మేలుకో శృంగార రాయ..." అంటూ మేల్కొలుపులు పాడతారు.

ఈ సమయంలో అర్చకులు, జియ్యంగారులు, ఆలయఅధికారులు సుప్రభాత సేవకు ఆర్జితం చెల్లించిన భక్తులు ఇలా అందరూ బంగారు వాకిలిముందు చేరి ఎప్పుడెప్పుడు బంగారు వాకిళ్లు తెరుస్తారా అని నిరీక్షిస్తుంటారు.

బంగారువాకిలి ముందు ఆచార్యులు సుప్రభాత స్తవాన్ని పూర్తి చేయగా, బంగారువాకిళ్లు తెరుస్తారు. అందరూ ఒకరితర్వాత ఒకరుగా వెళ్లి స్వామివారిని దర్శిస్తూ హారతి, తీర్థశఠారిలను స్వీకరిస్తారు. చివరగా ఆర్జితం చెల్లించిన భక్తులు వెళ్లి శ్రీస్వామివారిని దర్శిస్తారు. సుప్రభాత సేవలో కలిగే శ్రీహరి ఆపాదమస్తక దర్శనాన్ని "విశ్వరూప సందర్శనం" అంటారు. ఈ దర్శనంలో కలిగే శ్రీస్వామివారి పాదదర్శనం చేస్తే చాలు పాపాలు పోతాయి. అందువల్లే "పాదదర్శనం పాప విమోచనం" అన్నప్రసిద్ధి కలిగింది.

పుష్కరిణితో పాటు గోగర్భం, ఆకాశగంగ, పాపవినాశం, కుమారధార, తుంబురతీర్థం, వంటి అనేక పవిత్ర తీర్థాలున్నాయి. కలియుగం ప్రారంభం కాక మునుపే పరమాత్ముడు జీవకోటిని ఉద్ధరించడానికై కొండమీద నెలకొన్నట్లు పురాణాలు ఘోషిస్తున్నాయి.

పూర్వం కశ్యపాది మహర్షులు యాగం చేస్తుంటే-- యాగఫలితం స్వీకరించే యజ్ఞభోక్త ఎవరనే సందేహం వారికి కలిగింది. దేవతలందరిలో ఈ అర్హత కలవారెవరో తెలుసుకోవాలని భృగుమహర్షి బ్రహ్మలోకానికి, కైలాసానికి వెళ్ళాడు. బ్రహ్మ, శివుడు అతడి రాకను పట్టించుకోకుండా ఉండడంతో వారిని అనర్హులుగా భావించి ప్రకటించాడు. తరువాత వైకుంఠానికి వెళ్ళాడు. లక్ష్మీదేవితో వినోదిస్తున్న శ్రీహరి కూడా తనను పట్టించుకోకపోవడంతో ఆగ్రహించి విష్ణు వక్షఃస్థలంపై కాలితో తన్నాడు. అంతట నారాయణుడు దిగ్గున లేచి మహర్షిని శాంతింపజేయడానికి పాదసేవ చేస్తాడు. దానితో భృగుమహర్షి శాంతిస్తాడు. శ్రీమహావిష్ణువే యజ్ఞభోక్త అని భావిస్తాడు. అయితే శ్రీహరి వక్షఃస్థలమే నివాసంగాకల లక్ష్మీదేవి దీనిని తట్టుకోలేక పోయింది. ఆగ్రహించి కొల్హాపురానికి వెళ్ళిపోయింది. ఆ వెనుకే వైకుంఠాన్ని విడిచి విష్ణువు శ్రీనివాసుడిగా వేంకటాద్రికి వస్తాడు. ఆ తరువాత పద్మావతీ శ్రీనివాసుల వివాహం, శ్రీనివాసుడు శిలగా మారడం, మహావిష్ణువు వేంకటాద్రిపై వెలిసేందుకు బీజం వేశాయి.

బ్రహ్మోత్సవాల ప్రాచీనత

బ్రహ్మ వేంకటేశ్వరుణ్ణి ఆరాధించి ఉత్సవాలు నిర్వహించడం కారణంగా బ్రహ్మోత్సవాలు ఏర్పడ్డాయని సంప్రదాయం చెబుతోంది. బ్రహ్మాది దేవతల అభీష్టం అనుసరించి కలియుగ ప్రత్యక్షదైవమైన వేంకటేశ్వరుడు వేంకటాద్రిలో వెలసిన కన్యామాసం (ఆశ్వీయుజ) లో శ్రవణా నక్షత్రం రోజుతో ముగిసే విధంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం పద్ధతి.

బ్రహ్మోత్సవాలు - రకాలు

బ్రహ్మోత్సవాలలో చాలా రకాలు ఉన్నాయి. వీటిని ఆయా సందర్భాలను బట్టి నిత్యబ్రహ్మోత్సవం, శాంతి బ్రహ్మోత్సవం, శ్రద్ధాబ్రహ్మోత్సవం అని రకరకాలుగా పిలుస్తారు. ప్రతి సంవత్సరం ఆశ్వీయుజ మాసంలో జరిగే ఉత్సవాలను నిత్య బ్రహ్మోత్సవాలు అని పిలుస్తారు. ఈ బ్రహ్మోత్సవాలు మొత్తం తొమ్మిది రోజులు జరుగుతాయి. ఇవి తొలి రోజు అంకురార్పణతో ప్రారంభమవుతాయి, అంకురార్పణ జరిగాక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించడానికి విష్ణుమూర్తి సర్వసైన్యాధ్యక్షుడైన విష్వక్సేనుడు స్వయంగా విచ్చేస్తాడు. ఈ అంకురార్పణను



బ్రహ్మోత్సవాల ముందు ఒకటి, మూడు, అయిదు, ఏడు, తొమ్మిది రోజులలో నిర్వహిస్తారు.

మొదటి రోజు ధ్వజారోహణం. ధ్వజస్తంభంపై పతాకావిష్కరణ చేస్తారు.

స్వామి వాహనమైన గరుడుడి చిత్రాన్ని పతాకంపై ముద్రిస్తారు. ఈ గరుడధ్వజమే బ్రహ్మోత్సవాలకు సకల దేవతలని ఆహ్వానించే స్వాగతపత్రం. ఆ స్వాగతాన్ని అందుకొని అష్టదిక్పాలకులు, సమస్త దేవతలు, గంధర్వగణాలు విచ్చేస్తాయి. వారందరికీ స్థలాలను కేటాయించి నియమంతో బలిదానం చేస్తారు.

ఉదయం వల్లకీలో మోహినీ అవతారోత్సవం, రాత్రి గరుడసేవ, ఆరవరోజు ఉదయం హనుమద్వాహనం, రాత్రి గజవాహనం జరుగుతాయి.

ప్రజలకు భాగస్వామ్యం కల ఈ వాహనసేవలు ఎంతో విశేషమైనవి. ప్రజల తరపున ప్రతినిధిగా ముఖ్యమంత్రి స్వామివారికి నూతన వస్త్రాలను



సమర్పిస్తారు.

స్వామివారి వాహనాలు

బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు రాత్రి ఉత్సవ మూర్తుల్ని పెద్దశేషవాహనంపై ఊరేగిస్తారు. రెండోరోజు ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి హంసవాహనం, మూడవరోజు ఉదయం సింహవాహనం, రాత్రి ముత్యపుపందిరివాహనం, నాలుగోరోజు ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి సర్వభూపాలవాహనం, ఐదవరోజు

ఆరోరోజు గజవాహనం, ఏడోరోజు ఉదయం సూర్యప్రభవాహనం, సాయంత్రం చంద్రప్రభ వాహనంపై స్వామిని ఊరేగిస్తారు. స్వామివారి కృప సూర్యచంద్రుల రూపంలో లోకంపై ప్రసరిస్తుందని ప్రజల నమ్మకం.

రథోత్సవం

'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే' రథారూఢుడైన కేశవుని చూస్తే

తోమాలసేవ



తిరుమల ఆనంద నిలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మూల విరాట్టుకు ఉత్సవమూర్తులకు... ఇంకా ఇతర విగ్రహాలకు పుష్పమాలల తోను, తులసి మాలలతోను అలంకరించే కార్యక్రమాన్నే 'తోమాల సేవ' అంటారు. భుజాల మీదినుంచి వేలాడేట్లుగా అలంకరించే శ్రీవారి పుష్పాలంకరణ విధానాన్ని "తోళ్ మాలై" అంటారు. అదే "తోమాల" గా మారిందంటారు. తోళ్ అనగా భుజమని అర్థం.

ఆర్జితం చెల్లించిన భక్తులు కూడ ఈ సేవలో పాల్గొని దర్శించవచ్చు. అయితే సాయంత్రం పూట జరిగే తోమాలసేవ మాత్రం ఏకాంతంగా జరుగుతుంది.


ఏకాంగి కాని లేదా జియ్యం గారులు పూల అరనుంచి సిద్ధం చేసిన పూల మాలలను తీసికొనివచ్చి అర్చకులకు అందిస్తూ ఉండగా అర్చకులు శ్రీవారి నిలువెత్తు విగ్రహానికి పూలమాలల్ని అలంకరిస్తారు.

పునర్జన్మ ఉండదని పురాణాలు పేర్కొంటున్నాయి. అటువంటి రథోత్సవం ఎనిమిదో రోజున జరుగుతుంది. ఈ ఉత్సవానికి హాజరయ్యే భక్తుల సంఖ్య అమితంగా ఉంటుంది. శైబ్యం, సుగ్రీవం, మేఘపుష్పం, వలాహకం అనే పేర్లు కల సుందరమయిన గుర్రాలతో అలంకరించిన రథాన్ని అధిరోహించి మలయప్పస్వామి తిరువీధులలో ఊరేగి భక్తులను పరవశింపచేస్తారు. ఎనిమిదోరోజున రాత్రి అశ్వవాహనంపై కనువిందుచేస్తారు.



చక్రస్నానం

బ్రహ్మోత్సవాలలో చివరిరోజు (తొమ్మిదోరోజు) సుదర్శన రూపంలో ఉన్న స్వామివారికి పుష్కరిణిలో స్నానం చేయిస్తారు. ఇదే చక్రస్నాన ఉత్సవం. చక్రస్నానం ముగిసిన పిమ్మట ధ్వజస్తంభంపై ఆరోహణ చేసిన గరుడ ధ్వజాన్ని అవరోహణచేసి బ్రహ్మోత్సవాలకు ముగింపు పలుకుతారు. దీనితో బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన సకల దేవతలనూ సాగనంపినట్లవుతుంది.



పరమార్థం

పరబ్రహ్మను ఆరాధించి, సాధన ద్వారా సిద్ధిని పొందడానికి భారతీయ సంప్రదాయంలో ఎన్నో మార్గాలున్నాయి. మానవుని ఆలోచన దుర్మార్గం పట్టకుండా సాధ్యమయినంతవరకూ సాత్వికంగా ఉంచేందుకు ఏర్పరచిన ఆస్తిక విధులు అటు సంస్కృతీసంప్రదాయాలను నిలబెట్టేందుకూ ఇటు భక్తులకు చిత్తశాంతి కలిగిస్తూ లోకకళ్యాణాన్ని ప్రసాదిస్తున్నాయి. నిశ్చలమైన భక్తితో ఆరాధిస్తూ తన్మయులయ్యే విధంగా అందరినీ అలరించే శ్రీ వేంకటేశ్వరుని దివ్యశక్తి బ్రహ్మోత్సవాల మహిమ ప్రజలను సమ్మోహన పరుస్తుంది. మానసిక శాంతిని చేకూర్చి, తద్వారా విశ్వశాంతికి దోహదం చేస్తుంది.

కొలువు



తోమాలసేవ అనంతరం ప్రతిరోజు బంగారు వాకిలి లోపలవున్న స్నపన మండపంలో బంగారు సింహాసనంపై కొలువు శ్రీనివాస మూర్తికి కొలువు జరుగుతుంది. ఆ సమయంలో ఆనాటి తిథివార నక్షత్రాది వివరాలతో పంచాంగ శ్రవణం జరిగిన తర్వాత ముందునాటి హుండీ ఆదాయ వ్యయాలు, అన్న దాతల పేర్లు అన్నీ శ్రీస్వామివారికి వినిపిస్తారు. పిదప కొలువు శ్రీనివాసమూర్తికి బెల్లం కలిపిన నువ్వుల పిండి నివేదిస్తారు.

బ్రహ్మోత్సవంలో తొలిరోజు ధ్వజారోహణ జరిగేరోజు మాత్రము ఈ 'కొలువు' బంగారువాకిలిముందర జరుగుతుంది.

ప్రతిరోజు 'కొలువు' లో శ్రీనివాసుడు అర్చకులకు 'తండుల దానం' చేస్తాడు. అనగా బియ్యం, తాంబూలం, దక్షిణతో కూడిన బియ్యాన్ని దానం చేస్తాడు.

ఈ కొలువు పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

తిరుమలేశునికి 'అక్షర' బ్రహ్మోత్సవం

డా॥ రేవూరు అనంతపద్మనాభరావు, 9866586805
దూరదర్శన్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ (రిటైర్డ్), హైదరాబాదు

తిరుమలేశుని ఎందరోమహాకవులు అక్షర నీరాజనాలతో అర్చించి తరించారు. 'నలినాక్షు బొగడెడి నామములోనున్నది' అంటాడు అన్నమయ్య. వేంకటాచలంపై వేంచేసిన శ్రీనివాసుని అందరూ ఆశ్రయించవలసిందేనని ఋగ్వేదం ఘంటాపథంగా చెబుతోంది.

శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా

"అరాయికాణే వికటే, గిరిం గచ్ఛ సదాన్వే
శిరింబిఠస్య సత్త్వభిః, తేభిష్ట్వా చాతయామసి (ఋగ్వేదం)
భగవద్రామానుజులవారు -
"శ్రుతి శిరసి విదీప్తే బ్రహ్మణి శ్రీనివాసే
భవతు మమ పరస్మిన్ శేముషీ భక్తిరూపా! 'అని ప్రశంసించారు.

శేషాద్రిపై వెలసిన శ్రీనివాసుడు సాక్షాత్కరించగానే బ్రహ్మాదులిలా స్తుతించారు.

"నమః శ్రీధామ నిలయాయ! నమః శ్రీవత్సలక్షణ!
నమస్త్రిధాత్మనే తుభ్యం - నమః శ్రీఘనమోహన"

తెలుగు కవులెందరో శ్రీనివాసప్రభువును నోరార కీర్తించారు. తరిగొండ వెంగమాంబ తన వేంకటాచల మాహాత్మ్యంలో బ్రహ్మోత్సవక్రమాన్ని విఖనసుడిలా వివరించినట్లు సుదీర్ఘంగా వర్ణించింది.

"కన్యారాశియందు సూర్యుడమరప్రవేశించినట్టి మాసమున చిత్రాఖ్య నక్షత్రంబునందు శాస్త్ర అభిమతంబుగ సద్ధ్వజారోహణముచేసి, ఉత్తరాషాఢ రథోత్సవంబు గావించి, శ్రవణనక్షత్రమందే చక్ర స్నానము తీర్థవారి చేయింపగా వలయు" నని బ్రహ్మకు వివరించాడు. (ద్వితీయశ్వాసం. 120 పద్యం)



వ్యవహారంలో ఆనాటికి జరుగుతున్న వాహనక్రమాన్ని కూడా ఆమె తెలిపింది. "ఇట్లు నవకలశ పాలికారాధన నైవేద్యహోమ చక్రబలి ప్రముఖ నిత్య కృత్యంబులు దినదినంబును నెరవేర్చుచు, అలఘు శేషవాహనోత్సవంబైన మరునాడుదయంబు

సహస్రనామార్చన




శ్రీవేంకటేశ్వరస్వామి వారి మూల విరాట్టునకు ప్రతిరోజు ఉదయం తోమాలసేవ అనంతరం సహస్ర నామార్చన జరుగుతుంది.

జియ్యంగారులు అందించిన తులసిని స్వీకరించి అర్చకులు శ్రీవేంకటేశ్వర సహస్ర నామావళితో శ్రీవారిపాదాలను అర్చన చేస్తారు. పిదప అర్చకులు శ్రీవారి పాదాలమీది తులసిని స్వీకరించి శ్రీవారి వక్షఃస్థలంమీది శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని, మహాలక్ష్మి చతుర్వింశతి (24) నామాలతో అర్చిస్తారు.

ఇదిగాక ప్రతిరోజు శ్రీస్వామి వారికి రెండవ మూడవ అర్చనలుగా మరిరెండుమారులు అష్టోత్తర శత నామాలతో మాత్రమే అర్చన జరుగుతుంది. ఈ అర్చనలు ఏకాంతంగా జరుగుతాయి.

కాని మంగళవారంనాడు రెండవ అర్చనగా జరిగే "అష్టదళపాద పద్మారాధన" లో ఆర్జితం చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు.

నందు లఘుశేష వాహనోత్సవంబును, నారాత్రి హంసవాహనోత్సవంబును; మూడవదినంబుదయంబున సింహవాహనత్సోవంబును, నారాత్రి పుష్పమౌక్తిక విమానోత్సవంబును, నాల్గవదినంబుదయంబున సర్వభూపాలోత్సవంబును నారాత్రి కల్పవృక్షోత్సవంబును, నైదవదినంబుదయంబున మోహినీ వేషధరుండైన హరికి నాందోళికోత్సవంబును, నారాత్రి గరుడోత్సవంబును ఆరవదినముదయమందు హనుమద్వాహనోత్సవంబును, నాసాయంకాలము వసంతోత్సవానంతర మైరావతోత్సవంబును, సప్తమీదినోదయమందు సూర్యప్రభోత్సవంబును, నారాత్రి చంద్రప్రభోత్సవంబును,



ఎనిమిదవదినంబు ఉదయంబున షోడశమహాదానాది విహితకృత్యంబులు నడిపించి" – అని చెప్పి ఆపైన రథోత్సవం గూర్చి వర్ణించింది.

ఆనందనిలయంలో వేంకటేశ్వరుడు పద్మపీఠంలో ఎలా వెలిశాడో వెంగమాంబ తన్మయ హృదయంతో వర్ణించింది.

నివేదన



ప్రతిరోజు ఉదయం సహస్ర నామార్చన జరిగిన వెంటనే గర్భాలయంలో శ్రీస్వామివారికి ఇతర మూర్తులకు నివేదన జరుగుతుంది. లడ్డూలు, వడలు, దధ్యోదనం, పులిహోర, పొంగళ్లు వగైరా ప్రసాదాలు నివేదిస్తారు. తొలి నివేదనను మొదటి గంట అంటారు.

మధ్యాహ్నం జరిగే నివేదనను - రెండవ గంట అంటారు.

రాత్రి జరిగే నివేదనను - మూడవ గంట లేదా రాత్రి గంట అంటారు.

ఇక రాత్రి ఏకాంతసేవకు ముందు 'తిరువీసం' గంట అనే చక్కెర పొంగలి ప్రసాదం శ్రీస్వామి వారికి నివేదిస్తారు. తర్వాత దానిని సన్నిధి భాష్యకారులకు నివేదించడం జరుగుతుంది. ఈ నివేదనలన్నీ ఏకాంతంగా అర్చకులు మాత్రమే నిర్వహిస్తారు.

"మకుట కౌస్తుభరత్న మకరకుండలములు
ఘనమేఖలాంగద కంకణములు
వరవనమాలికా వైజయంతులు, దీప్తి
నమరు గ్రైవేయక హారములును
కనకాంబరము నీలకాంతుల నీను దే
హమునందు వెలుగగా, నభయదాన
కలిత దక్షిణ కరకమలంబు సావన
చరణంబు లర్చింప తెరువుజూప
తే. వామహస్తాంబుజము కటిసీమ నొప్ప
తక్కినటువంటి రెండు హస్తముల శంఖ
చక్రయుగళి ప్రకాశింప, శాంతి యొసగ
సర్వతోముఖుడై దయస్వాంతుడగుచు."
శ్రీనివాసు దున్నాడు.

(ద్వితీయా. 65 వ పద్యం)



ఆంధ్రభోజుడైన శ్రీకృష్ణదేవరాయలు తన ఆముక్తమాల్యద ప్రబంధంలో శ్రీ వేంకటేశుని అవతారికలోని తొలిపద్యంలోనే కొలిచాడు. ఆ వేంకటపతికే విష్ణుచిత్తీయమనే ఆముక్తమాల్యదను అంకితం చేశాడు. అలా చేయమని కలలో కన్పించిన శ్రీకాకుళాంధ్ర దేవుడు సెలవిచ్చాడు. రాయలవర్ణన:

"శ్రీకమనీయహారమణి చెన్నుగ తానును కౌస్తుభంబునం
దా కమలావధూటియు నుదారత దోప పరస్పరాత్మలం

శాత్తుమొర

శ్రీస్వామి వారికి నివేదించిన దధ్యోదనం, చక్కెర పొంగలి ప్రసాదాలు రామానుజుల వారికి మళ్లీ నివేదిస్తారు. పిదప వైష్ణవాచార్య పురుషులు శ్రీస్వామివారి సన్నిధిలో దివ్యప్రబంధ పారాయణం చేస్తారు. దీన్నే శాత్తుమొర అంటారు. పిదప ఈ వైష్ణవాచార్యులు అందరు రామానుజులకు నివేదన అయిన ప్రసాదాన్ని స్వీకరిస్తారు.

కల్యాణోత్సవం

శ్రీవారి ఆలయం సంపంగి ప్రదక్షిణంలో వున్న శ్రీ వేంకటరమణ స్వామి కల్యాణ మండపంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారికి ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు "కల్యాణోత్సవం" జరుగుతుంది.

భక్తులు నిర్ణీత అర్జిత రుసుమును చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు.

ప్రత్యేక ఉత్సవ సమయాల్లో, విశేష సమయాల్లో జరిగే ఈ కల్యాణోత్సవాన్ని 15 వ శతాబ్దంలో నిత్యకల్యాణోత్సవంగా నిర్వహించి ఏర్పాటు చేసినవారు తాళ్లపాక అన్నమాచార్యులవారు. కనుకనే నేటికీ జరిగే ఈ కల్యాణోత్సవంలో తాళ్లపాక వంశీయులు కన్యాదాతలుగా పాల్గొంటూ సత్కారాన్ని పొందుతూనే ఉన్నారు.

బ్రహ్మోత్సవం, పుష్పయాగం, పవిత్రోత్సవం వంటి విశేషోత్సవ సమయాల్లో తప్ప, మిగిలిన అన్నిరోజుల్లో విధిగా శ్రీవారికి నిత్యకల్యాణోత్సవం జరుగుతుంది.

కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాలు ఇస్తారు.

డోలోత్సవం (అద్దాల మండపం)



ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఆర్జితంగా నిర్ణీత రుసుమును చెల్లించిన భక్తుల కోరిక మేరకు దేవేరులతో శ్రీ మలయప్ప స్వామివారికి అద్దాల మండపంలో డోలోత్సవం జరుగుతుంది.

ఆర్జితం చెల్లించిన భక్తుల కొరకు మాత్రమే ఈ సేవ జరుపబడుతుంది.

ఆర్జిత బ్రహ్మోత్సవం

ఆర్జిత రుసుమును చెల్లించిన భక్తుల కోరికమేరకు ఆలయం ముందరవున్న వైభవ మండపంలో శ్రీదేవీ భూదేవీ సమేతంగా శ్రీ మలయప్ప స్వామికి ఆర్జిత బ్రహ్మోత్సవం జరుపుతారు. ముఖ్యంగా పెద్దశేష వాహనం, గరుడ వాహనం, హనుమంత వాహనం - మాత్రమే ఆర్జిత బ్రహ్మోత్సవంలో సంక్షిప్తంగా నిర్వహిస్తారు.

కల్యాణోత్సవానంతరం ఆర్జిత భక్తుల కోరిక మేరకు మాత్రమే ఈ బ్రహ్మోత్సవం జరుగుతుంది.

దాకలితంబులైన తమ యాకృతులచ్ఛత పైకి దోప న
స్తోకత నందు దోచెనన శోభిలు వేంకటభర్త గొల్చెదన్"

(ఆముక్తమాల్యద అవతారిక)

16 వశతాబ్దినాటికే తిరుమల ప్రాశస్త్యం బహుముఖాలుగా విస్తరించింది. ప్రబంధకవులు తిరుమలేశుని అక్షర సుమాలతో సేవించారు. పాండురంగ మాహాత్మ్యకృతికర్త తెనాలి రామకృష్ణుడు ఘటికాచలమాహాత్మ్యకావ్యాన్ని కూడా రచించాడు. 108 దివ్య తిరుపతులలో ఘటికాచలం ఒకటి. క్షేత్రమాహాత్మ్య కావ్యాలలో అది ప్రసిద్ధం.



సప్తర్షులు ఘటికాచలానికి వెళుతూ మార్గమధ్యంలో పూరీ జగన్నాథస్వామినీ, కృష్ణాజిల్లాలోని శ్రీకాకుళాంధ్ర మహాదేవుని దర్శించారు. ఈ శ్రీకాకుళంలోనే కృష్ణదేవరాయలు ఒకరాత్రి నిద్రచేస్తే స్వామి స్వప్నంలో కన్పించి ఆముక్తమాల్యద వ్రాయమని సూచించాడు. సప్తర్షులు కృష్ణానదీస్నానం చేసి తిరుమల చేరుకొన్నారు. శేషశైలంలో ఆనందనిలయవాసుడైన శ్రీనివాసుడు ధగధగ మెరిసే కిరీటంతో తిరుమణి మురువుచూపగా కన్పించాడు. రామకృష్ణకవి స్వామిని సప్తర్షులు సీసపద్యాలతో స్తుతించినట్లు వర్ణించాడు. తలకొక సీసపద్యం గాబోలు.

" పొడుపుగుబ్బలిమీద బొడుచు భానుని లీల
గల కిరీటము తల గలుగువాని
అల చందురుని నెన్నుజరుచు నెన్నుదుటిపై
ముత్యాల తిరుమణి మురువువాని
మొసలివామింకుల మిసమిసల్ దీపించు
నొసపరి కుండలయుగమువాని
సెలవుల తుదికెక్కు చిరునవ్వు డాల్‌టెక్కు
తళుకు లేజెక్కుల కులుకువాని
కలువతామర కొలముల వలనజేయు
చూపులను చలివేడియు జూపువాని
విమల లావణ్యజలనిధి వేలబొడము
పగడమన నొప్పు వాతెరసొగసువాని "

దర్శించి తరించారు.

పట్టుదుప్పటి కట్టిగట్టుకొని చామనఛాయమేనితో శృంగారరస రుచిశ్రీలకు నెలవైన స్వామి చూడముచ్చటగా ఉన్నాడు. మొలకటారము, నెమ్మోమునగవు వెన్నెలవానిని,

చూశారు. శంఖచక్రాలతో విభూషితుడైన ఆ స్వామి శరీరసౌభాగ్యాన్ని రామకృష్ణుడు తనివితీర వర్ణించాడు. ఘటికాచలంలో వెలసిన నారసింహునీ, అక్కడి క్షేత్రమాహాత్మ్యాన్ని ఉద్దేశించి రచించిన కావ్యమిది. ఆనంద నిలయంలో స్వామిని దర్శించి 'ఎట్టకేలకు' మందిరం వెలువడి బయటికొచ్చారు. స్వామిని ఎంతసేపు సేవించినా తనివితీరదనడానికి 'ఎట్టకేలకు' అనే మాట వాడాడు కవి.

ప్రభావతీప్రద్యుమ్న, రాఘవపాండవీయ, కళాపూర్ణోదయాది కావ్యకర్త అయిన పింగళిసూరన తన కళాపూర్ణోదయంలో తిరుమలను, తిరుమలేశుని తనివితీర వర్ణించాడు.

మణికంధరుడు పూరీజగన్నాథుని, సింహాచలాధీశుని, అహోబిల నారసింహుణ్ణీ సేవించి తిరుమలకు విచ్చేశాడు. పావనత్వంలో విలసిల్లే తిరుమలలో పరివారదేవతలను ముందు సేవించాడు. శరీరం గగుర్పొడిచి కళ్ళఎదుట కనిపించిన దివ్యమంగళరూపధారిని మహోన్నతమూర్తిని ప్రత్యంగం తిలకించి పులకించాడు.

" మృదు పదాంబుజములు మెఱుగుటందెలు, పైడి
దుప్పటియును మొల ముప్పిడియును
మణిమేఖలయు బొడ్డుమానికంబును వైజ
యంతియు నురమున నలరుసిరియు
వదరహస్తము కటివర్తిలుకేలు, శం
ఖము, చక్రమును దాల్చుకరయుగంబు
తారహారంబులు, చారుకంఠంబు ని
ద్దపుచెక్కులును నవ్వుదళుకు పసలు
మకర కుండలములును తామరల దెగడు
కన్నులు మనోజ్ఞనాసయు కలికిబొమలు
ముత్తియపు నామమును రత్నముకుటవరము
నెసగ గనుపట్టు శ్రీ వేంకటేశు జూచె."

(కళాపూర్ణోదయ ద్వితీయా. 32)

మణికంధరుడు స్వామి పాదపద్మంమీదనుండి దృష్టి మరల్చలేక పరమానందంతో ప్రపంచాన్ని మరచాడు.

వాగ్గేయకారుడైన అన్నమయ్య సంకీర్తనార్చనతోబాటు వేంకటేశ్వర శతకం కూడా వ్రాశాడు. అందులో గరుడోత్సవం గూర్చి చెబుతూ–

"ఒక్కొకనాటిరాత్రి సకలోన్నతుడైన ఖగేంద్రమూర్తిపై
నెక్కి వినోదలీల జరియించుచు నయ్యలమేలుమంగమో
మక్కున జేర్చుచున్ బహువిహారములన్ వనవీధులం బ్రియం
బెక్కువగా జెలంగు విధమేమని చెప్పుదు వేంకటేశ్వరా!"

ఈ విధంగా అక్షర రూపంలో బ్రహ్మోత్సవాలను వివిధకవులు వర్ణించి తరించారు.

వాహన సేవలు





భక్తులు తమ ఇష్టానుసారం శ్రీ వేంకటేశ్వరునికి ఆ యా రోజుల్లో వాహన సేవలు చేయించవచ్చు. ఇవి కూడ ఆర్జిత భక్తుల కోరికమేరకు మాత్రమే జరుగుతాయి. ప్రధానంగా గరుడ వాహనం, హనుమంత వాహనం, పెద్దశేష వాహనం వంటి సేవలు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటలకు ఆలయం ముందరవున్న వైభవమండపంలో నిర్వహిస్తారు.

ఆర్జిత వసంతోత్సవం



నిర్ణీత రుసుమును చెల్లించిన భక్తులకోసం మాత్రమే ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఆలయం ముందరి భాగంలోవున్న వైభవ మండపంలో ఆర్జిత వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. శ్రీదేవి భూదేవులతో కూడిన శ్రీ మలయప్ప స్వామికి ఈ వసంతోత్సవం జరుగుతుంది.

సహస్ర దీపాలంకరణ సేవ



ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు శ్రీవారి ఆలయం వెలుపల ఆగ్నేయ మూలలో వున్న కొలువు మండపంలో "సహస్ర దీపాలంకరణ సేవ" అనబడే "ఊంజల్‌సేవ" జరుపబడుతుంది.

శ్రీదేవి భూదేవులతో కూడిన మలయప్పస్వామి ఊరేగింపుగా వచ్చి సహస్రదీపాలు వెలిగించిన ఈ మండపములో ఊంజల్ సేవలో పాల్గొంటారు. ఆర్జితం చెల్లించిన భక్తులు కూడా ఈ సేవలో పాల్గొనవచ్చు. ఆర్జిత భక్తులు లేకపోయినా ప్రతి సాయంత్రం విధిగా జరిగే సేవ ఇది. 'సహస్ర దీపాలంకరణ' సేవ అనంతరం మహాప్రదక్షిణ మార్గంలో శ్రీస్వామివారల ఊరేగింపు జరుగుతుంది. కాని ప్రతినెలా రోహిణి నక్షత్రంనాడు రుక్మిణీశ్రీకృష్ణులకు, పునర్వసునాడు శ్రీ సీతారామలక్ష్మణ స్వామివారలకు సహస్ర దీపాలంకరణ సేవ జరుగుతుంది. ఆరుద్ర నక్షత్రం రోజున శ్రీమలయప్పస్వామితో పాటు ఎదురుగా మరొక పల్లకిపై శ్రీరామానుజుల వారి విగ్రహం ఊరేగింపబడుతుంది.

అన్నమయ్య సంకీర్తనల్లో నారాయణతే నమో నమో!!

శ్రీమతి యస్. మాధవీలత, 9573802406

మహాపురుషుల కోవకు చెందినవాడు అన్నమయ్య. చిన్నతనంలోనే జీవిత పరమార్థాన్ని తెలుసుకున్న ధన్యాత్ముడాయన. సర్వపాప ప్రణాశకమైన భగవన్నామ సంకీర్తనమే ఆయనకు తరణోపాయం. ఆ సంకీర్తనాచార్యుడు వేంకటగిరినాథుని వైభవాన్ని 32 వేల కీర్తనలతో కీర్తించాడు. తన కీర్తనలను స్వామివారిపాదాలకు చేసే 'పూజలు' గా పేర్కొన్నాడు. అందులో ఒక సంకీర్తనే తనను రక్షించటానికి చాలన్నాడు.

"నిన్ను నమ్మి విశ్వాసము-నీపై నిలుపుకొని ఉన్నవాడినిక వేరే-ఉపాయమేమిటి"?

అని తిరుమల శ్రీనివాసునితో చెప్పుకొన్నాడు. పరమపదప్రాప్తికి భగవద్విశ్వాసాన్ని మించిన ఉపాయం వేరేది లేదనేది ఆయన సిద్ధాంతం. ఆ సంపూర్ణ విశ్వాసమే ఆయనచేత ఆడించింది. పాడించింది. అత్యద్భుతమైన పదకవితా వాఙ్మయాన్ని ఆయనచే సృష్టింప జేసింది. భక్తిభావంతో ఆయన పాడినపదాలు ఆయనకే కాక ఇతరులకు కూడా తారక మంత్రాలయ్యాయి.



అన్నమయ్యది నేటి కడప మండలంలోని రాజంపేటకు చెందిన తాళ్ళపాక గ్రామం. లక్కమాంబ, నారాయణసూరులనే పుణ్యదంపతులకు శ్రీవేంకటేశ్వరస్వామి వరప్రసాదంగా అన్నమయ్య క్రీ.శ.1408లో జన్మించి, 1503 దాకా జీవించిన ఆయుష్మంతుడు. వేదాలను అధ్యయనం చేసినవాడయినా, ప్రాచీనసాహిత్యాన్ని తరచిచూసినవాడయినా, అన్నమయ్య శిష్టసాహిత్యపంథాను వదలిపెట్టి ప్రజా సంక్షేమమే పరమార్థంగా, పామర జనోద్ధరణే పరమకర్తవ్యంగా, తాను నమ్ముకున్న భక్తి సిద్ధాంతాల ప్రచారమే స్వధర్మంగా భావించి, పరిశ్రమించి పదసంకీర్తనాయజ్ఞాన్ని జీవితాంతం కొనసాగించాడు.

అన్నమయ్య పండిత పామరకవి. అంచేత పామరుల్ని మెప్పించేలా జానపద గేయ వరుసల్ని ఎన్నుకున్నాడు. జానపదుల భాషను వాడుకున్నాడు. గ్రామీణుల వ్యక్తీకరణ ధోరణిని కవితలో ప్రదర్శించాడు.

"సకల వేదములు - సంకీర్తనలు చేసి ప్రకటించి నిను బాడిఁ-పావనుడైన అకలంకుడు తాళ్ళపా-కన్నమాచార్యుల వెకలియై యేలిన శ్రీ-వేంకటనిలయ"-

ఇది అన్నమయ్య సంతతి వారు శ్రీవేంకటేశ్వర స్వామిని ఉద్దేశించి పాడినపాట.

అన్నమయ్య శ్రీరామానుజులవారి ప్రపత్తి సిద్ధాంతాన్నే అనుసరించాడు.

అన్నమయ్య కీర్తనలు శరణాగతిని విస్తృతంగా ప్రబోధిస్తున్నాయి. గీతలో శ్రీకృష్ణ భగవానుడు చివర "సర్వధర్మాన్ పరిత్యజ్య..." శ్లోకంలో ఉపదేశించిన తత్త్వం కూడా అదే!

కీర్తనలు వినడం వేరు. పాడడంవేరు. కీర్తనల్ని అర్థం చేసుకొని ఆనందించడం అంతకు మించిన అంశం!

తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనల్లో ఎన్నో ప్రత్యేకాంశాలున్నాయి. మొదటిది: అన్నమయ్య సంస్కృతాంధ్రాల్లో కీర్తనలు వ్రాయడం. రెండవది: ఆయన రచనల్లో ప్రబంధకవులకు భిక్ష పెట్టిన ఎన్నో ఊహాచిత్రాలు కనిపించడం. మూడవది: సాహిత్యానికీ, సంగీతానికీ సమప్రాధాన్యం ఇవ్వడం. నాల్గవది: తనకాలంనాటి జానపదగేయ ఫణితుల్ని ఆసరాగా తీసుకుని మాండలికభాషకు ఆస్కారం కలిగించడం. ఇలాంటి విశిష్టతలున్న అన్నమయ్య కీర్తనలను వ్యాఖ్యానించడం మామూలు విషయంకాదు. ఇందుకు ఉభయభాషా



పాండిత్యం, వేద పురాణేతిహాసపరిజ్ఞానం, సంగీత, సాహిత్యాల్లో చొరవ ఎంతో అవసరం.


కీర్తనలన్ని వ్యాఖ్యానించడమంటే కఠినపదాలకు అర్థవివరణ ఇవ్వడం, తాత్పర్యం సంగ్రహంగా వ్రాయడం. కీర్తనలకు మూలభూతంగా ఉండే వేద పురాణోపనిషద్వాక్యాలను చూపడం. అలాగే కీర్తనలకు సరిదీటయిన పద్యాలు, శ్లోకాలు ఉదహరించి ఇవ్వడమే ఇందులోని విశేషాంశాలు.

కీర్తనలను ఎందరో వ్యాఖ్యానించారు. కీర్తనల అర్థం తెలిస్తే చాలనుకునే సామాన్యులు, అన్నమయ్య వేదాంతం పట్ల మొగ్గుచూపే ముముక్షువులు, అన్నమయ్య పదప్రయోగవివరణ తెలుసుకొనగోరే పరిశోధకులు కోకొల్లలుగా కనిపిస్తారు.

అన్నమయ్య తిక్కనలాగా తెలుగు పదాలను విరివిగా వాడుకున్నకవి. సహజసుందరమైన జాతీయాలతో, నానుడులతో కవితను సుసంపన్నం చేసిన మహాకవి. అందుకే రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు అన్నమయ్య కీర్తనలనుగూర్చి "అదొక సారస్వత క్షీరసాగరం. కావ్యమూల ధర్మమైన భావార్ణవంలో, శైలిలో, భావ వైవిధ్యంలో, రాశిలో అన్నమాచార్యుని రచనను మించినది ఆంధ్రవాఙ్మయంలో ఇంకొక్కటి లేదు" అని తేల్చి చెప్పాడు.

అన్నమయ్య పదకవితా సౌందర్య దర్శనం అతిలోక రమణీయం, అనంత రససాగరం, అనుభవోపేతం, ఆస్వాద యోగ్యం.

ఏకాంతసేవ



'ఏకాంతసేవ'కే 'పాన్పుసేవ' 'పవ్వళింపు సేవ' అనికూడ అంటారు. తిరుమల శ్రీవారి ఆలయంలో రోజువారీ కార్యక్రమాల్లో ప్రధానమైన చివరిసేవ ఏకాంతసేవ. ఏకాంత సేవకు వేళ కాగానే సర్వదర్శనం నిలిపివేస్తారు.

శయన మండపంలో వెండి గొలుసులతో వేలాడదీయబడిన బంగారు పట్టెమంచంపై భోగ శ్రీనివాస మూర్తిని వేంచేపు చేస్తారు.

రాములవారిమేడ నడవలో తాళ్లపాక వంశీయులు ఒకరు జోలపాట లేదా లాలిపాట గానం చేయడానికి సిద్ధంగా వుంటారు. అదే సమయంలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వారి తరపున హారతి పళ్లెం వస్తుంది.

అన్నమయ్య వంశీయులు "జో అచ్యుతానంత జో జో ముకుందా...!" అని పాటపాడుతూ వుండగా తరిగొండ వెంగమాంబ ముత్యాల హారతి జరుగుతుంది. దీని తర్వాత బంగారు వాకిళ్లు మూసి వేస్తారు.

వారోత్సవాలు

శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి వారానికి ఒకమారు మాత్రమే తప్పనిసరిగా జరిగే వారోత్సవాలు కొన్ని ఉన్నాయి.

సోమవారం విశేషపూజ



తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ప్రతిసోమవారం ఉదయం 6 గంటలకు జరిగే ప్రధాన సేవ "విశేష పూజ". ఈ సేవ సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపంలో శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామి వారికి జరుగుతుంది.

ప్రతి సోమవారం జరిగే ఈ సేవ 1991 ఏప్రిల్ ఎనిమిదవతేదీన ప్రారంభింపబడి ఆర్జితసేవగా కూడ రూపుదిద్దుకుంది.

శ్రీవారి ఆలయంలో రెండవ అర్చన రెండవ నైవేద్యం అయిన తర్వాత దేవేరులతో కూడిన శ్రీ మలయప్ప స్వామివారు కల్యాణమండపానికి వేంచేస్తారు. వైఖానసాగమ శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించిన పిదప శ్రీస్వామివారలకు (స్నపన) తిరుమంజనం నిర్వహిస్తారు.

ఈ సేవలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇస్తారు.

అన్నమయ్య మరియు పురందరదాసు క్రీ.శ.15వ శతాబ్దం ఉత్తరార్ధంలో సమ కాలికులైనభక్తులు. శ్రీ అన్నమాచార్యుల వారి భాష తెలుగు. భక్తి – శృంగార రసభరితం. ఇష్టదైవం – శ్రీవేంకటేశ్వరస్వామి. శ్రీ పురందరదాసులవారి భాష – కన్నడం. భక్తి–వాత్సల్యపూరితం. ఇష్టదైవం– బాలకృష్ణుడు. శ్రీ పురందరదాసు




శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమై తిరుమలకు వచ్చినపుడు శ్రీ అన్నమాచార్యులను కలుసుకుని భక్తితత్పరతతో తమతమ కీర్తనలను పరస్పరం గానం చేసినట్లు వదంతి! 'నారాయణతే నమో నమో' కీర్తనను అన్నమాచార్యులు పాడగా పురందరదాసు భక్తిపారవశ్యంతో తానూ ఆ కీర్తనను పాడారట!

ఈ కీర్తన అన్నమాచార్యుల కీర్తనల 11వ సంపుటంలోని 2వ భాగంలో 32వ కీర్తనగా ఉంది. పురందరదాసులవారి కీర్తనలు మొదటిభాగంలో 70వ కీర్తనగా చిన్న చిన్న మార్పులతో ఉంది.

ఈ కీర్తనలో అన్నమయ్య 'నారదసన్నుత' అంటే పురందరదాసు 'భవనారద సన్నుత' అనీ, అన్నమయ్య 'మురహర భవహర' అంటే పురందరదాసు 'మురహర నగధర' అనీ, అన్నమయ్య 'భవబంధ విమోచన', అంటే పురందరదాసు, బలి భవభంజన అనీ, అన్నమయ్య 'నరమృగ శరీర' అంటే పురందరదాసు 'నరహరి శరీర' అనీ, అన్నమయ్య 'బలిబంధన గోపవధూ వల్లభ' అంటే పురందరదాసు 'బలిభంజన గోవర్ధన వల్లభ' అనీ అన్నమయ్య 'వేదోద్ధర తిరు' అంటే పురందరదాసు 'వేదోద్ధారశ్రీ' అనీ, అన్నమయ్య 'నాదప్రియ' అంటే పురందరదాసు 'పురందర విఠల' అని చిన్న చిన్న మార్పులతో పాడారు.

ఈ పాటను గురించి 11వ సంపుటం పీఠికలో రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ "నేటికి దక్షిణదేశంలో కనిపించే హరిభజన సంప్రదాయంలో 'తోడయమంగళం' అనబడే లాలిపాటలలో ఒక్కటిగా సర్వత్రా వ్యాప్తిలో ఉన్న 'నారాయణతే నమో నమో' అనే సంకీర్తన మనకీనాడు రాగిరేకులలో దొరికింది. రాగం మాత్రం మారింది. రేకులలో దీనిది పాడిరాగం. వ్యవహారంలో ఇప్పుడది మధ్యమావతి రాగంలో ఉంది.



రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ

నారాయణతే నమో నమో
నారద సన్నుత నమో నమో॥

మురహర భవహర ముకుంద మాధవ
గరుడ గమన పంకజనాభ
పరమపురుష భవబంధ విమోచన
నరమృగ శరీర నమో నమో॥


జలధిశయన రవిచంద్రవిలోచన
జలరుహ భవనుత చరణయుగ
బలిబంధన గోపవధూవల్లభ
నలినోదర తే నమో నమో॥

ఆదిదేవ సకలాగమ పూజిత
యాదవకుల మోహనరూప
వేదోద్ధర తిరువేంకటనాయక
నాదప్రియ తే నమో నమో॥

పై కీర్తనలో, 'నారాయణతే నమో నమో' అంటే జలములే అయనంగా కలిగిన ఓ విష్ణుమూర్తీ! నీకు నమస్కారం. నిత్యం నారదమునిచే కీర్తించబడేవాడా! నీకు నమస్కారం అని అర్థం.

మురాసురుని వధించినవాడా! పాపాలను పోగొట్టేవాడా! మోక్షాన్ని ప్రసాదించేవాడా! లక్ష్మీదేవికి పతి అయినవాడా! గరుడ వాహనంపై పయనించేవాడా! పద్మము నాభియందు కలవాడా! పురుషులలో ఉత్తమమైనవాడా! సంసారబంధాలనుంచి విముక్తి కలిగించే నరసింహావతారా! నీకు నమస్కారం.

నీటిమీద పవళించేవాడా! సూర్య చంద్రుల దృష్టికలవాడా! బ్రహ్మచేత పొగడబడిన పాదములు కలవాడా!



బలిచక్రవర్తిని బంధించినవాడా! గోపికా వల్లభా! పద్మం ఉదరమునందు కలిగినవాడా! నీకు నమస్కారం.

సకల వేదాలచేత పూజించబడే ఆదిదేవా! యదువంశంలో పుట్టిన అందమైన రూపం కలవాడా! వేదాలను ఉద్ధరించిన వాడా! సంగీతంపట్ల మక్కువగల శ్రీ వేంకటేశ్వరా! నీకు నమస్కారం.

తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి

భక్తులకు, దాతలకు సూచన

శ్రీ వేంకటేశ్వర జలనిధి పథకం, శ్రీ వేంకటేశ్వర సమాచార సాంకేతిక సేవాట్రస్టు మరియు కల్యాణమస్తు ట్రస్టులను శ్రీ వేంకటేశ్వర బాలమందిరం ట్రస్టుతో చేర్చారు. ఇవన్నీ ఒక్కటిగా చేసి తేది.01-04-2015 నుండి

శ్రీ వేంకటేశ్వర సర్వశ్రేయట్రస్టుగా

మార్చారు.
భక్తులు, దాతలు గమనించగలరు.

గణాంకాధికారి

అష్టదళ పాదపద్మారాధన



ప్రతి మంగళవారం ఉదయం 6 గంటలకు రెండవ అర్చనగా బంగారంతో చేసిన 108 కమలాలతో మూల విరాట్టునకు జరిగే అర్చనా కార్యక్రమమే "అష్టదళపాదపద్మారాధన".

1984వ సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానం స్వర్ణోత్సవ సందర్భంగా ప్రవేశ పెట్టబడిన సేవ ఇది. హైదరాబాదు వాస్తవ్యుడు ఒక మహమ్మదీయ భక్తుడు ఇందుకు అవసరమైన 108 బంగారు పద్మాలను కానుకగా సమర్పించాడు. తర్వాత ఇది ఆర్జితసేవగా కూడ రూపుదిద్దుకొంది.

108 బంగారు కమలాలతో అష్టోత్తర శత నామాలతో అర్చన జరుగుతుండగా భక్తులు నయనానంద కరంగా శ్రీస్వామివారి మూలమూర్తిని కనులపండువుగా దర్శించవచ్చు.

బుధవారం
సహస్ర కలశాభిషేకం



ప్రతి బుధవారం ఉదయం తిరుమలలో బంగారువాకిలి ముందు జరిగే ప్రధాన సేవ "సహస్ర కలశాభిషేకం''. భోగ శ్రీనివాస మూర్తితో పాటు, శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామి వారికి సేనాధిపతికి విష్వక్సేనుల వారికి ఈ సహస్రకలశాభిషేకం జరుగుతుంది.

క్రీ.శ. 1511 నాటికి ముందు నుండి ఈ సహస్ర కలశాభిషేకం జరుగుతున్నట్లు దాఖలాలున్నాయి.

బంగారువాకిలి ముందు జరిగే ఈ సహస్ర కలశాభిషేకంలో ఆర్జిత రుసుమును చెల్లించిన భక్తులు మాత్రమే పాల్గొని దర్శించవచ్చు. వీరికి శ్రీవారి దర్శనంతోబాటు ప్రసాదాలు ఇస్తారు. ఈ దర్శనంతో సహస్ర విధాలుగా చుట్టుకొన్న పాపాలన్నీ పటాపంచలవుతాయి.

ఆదివరాహ జయంతి

కె.మల్లికార్జున, బళ్ళారి, 9480065333

సృష్టిలో ప్రతిప్రాణికీ ఒక్కొక్క ప్రత్యేక లక్షణం, శక్తి ఉంటాయి. అందువల్ల ఆ లక్షణాలు గల జీవి కొన్ని విషయాలలో అత్యంత బలసమన్వితమై ఉంటుంది. ఆకారణంగానే సర్వస్థితికారకుడైన శ్రీమహావిష్ణువు దుష్టశిక్షణ చేయవలసి వచ్చినప్పుడు స్వస్వరూపంతో కాకుండా ప్రాధాన్యం ప్రాభవం కలిగినది ఊర్ధ్వ లోకాల్లో చేరి ఉన్న భూలోకం మాత్రమే. దానిమీదనే మానవాది సర్వప్రాణికోటి నివసించేది. మిగిలిన లోకాలన్నింటి ఉనికికి కేంద్రస్థానంలాంటిది భూమి. అలాంటి భూలోకం ఉనికికి ప్రమాదం ఏర్పడితే


సెప్టెంబరు 16 ఆదివరాహ జయంతి

ఆయా ప్రాణుల రూపాల్లోనే అవతారం దాల్చుతాడు. వాటిలో ఒకటి "వరహావతారం". ఈ రూపంలో అవతారం దాల్చడానికి ఒక కారణం ఉంది. పూర్వం హిరణ్యాక్షుడు అనే రాక్షసుడు తన బలగర్వంతో భూమినంతటనీ చాపలా చుట్టి పాతాళలోకంలో దాగి ఉన్నాడు. బ్రహ్మసృష్టి అయిన ఈ విశ్వంలో ఏడు ఊర్ధ్వలోకాలు, ఏడు అధోలోకాలు ఉన్నాయంటారు. అన్నింటిలోను అత్యంత మిగిలిన లోకాల మనుగడ ప్రశ్నార్థక మవుతుంది. ఈ విషయాన్నంతా విష్ణువుకు దేవతలంతా విన్నవించాలనుకున్నారు. భూదేవిసైతం తన బాధలను సమగ్రంగా విష్ణువుకు మొరపెట్టుకుంది. తనను రక్షించుమని వేడుకుంది. అప్పుడు హిరణ్యాక్షుని చెరనుంచి భూమిని విడిపించడానికి అవతరించినదే ఈ వరాహావతారం.

ఈ వరాహావతారరూపం పర్వత సమానమై గంభీరమైన, బలిష్ఠమైన నల్లనిదేహం, చీకట్లను చీల్చుకొని ప్రజ్వరిల్లుతున్న జ్యోతుల్లా ప్రకాశవంతమైన కళ్లు, రెండు దౌడల నుంచి పైకి చొచ్చుకువచ్చిన తెల్లగా వాడిగావున్న కోరలు, తన పదఘట్టనతో ఎంతటి దుష్టశక్తినైనా అణగదొక్కే సమర్థత కలిగి ఉన్నట్టున్న గిట్టలు, మేఘగర్జనను మించిన 'ఘుర్ఘుర' ధ్వనితో పాతాళంలో దాగిన హిరణ్యాక్షుణ్ని ఎదుర్కోవడానికి అనువైనలక్షణాలతో ఆవిర్భవించినదే వరాహావతారం.

పాతాళలోకానికి మార్గమైన సముద్రంలోపలికి వరాహం దిగింది. పాతాళలోకం చేరాక అక్కడివరకూ వ్యాపించి ఉన్న కులపర్వతాల మొదళ్లను తన ముట్టెతో పెకలించసాగింది. ఆ చర్యతో పర్వతాలు భయపడి హిరణ్యాక్షుడు దాగినచోటును చూపించాయి.

హిరణ్యాక్షుడు వరాహరూపంలో ఉన్న విష్ణువుతో యుద్ధానికి తలపడ్డాడు. హిరణ్యాక్షుడు తనకున్న శక్తినంతా కూడగట్టుకుని వరాహాన్ని కొట్టాడు. తిరిగి తన శరీరానికే దెబ్బతగిలి విపరీతమైన నొప్పి పుట్టసాగింది. దానికి తోడు వరాహ రూపధారి విష్ణువు అనేక రకాలుగా కొడుతున్న దెబ్బలకు తట్టుకోలేక పోతున్నాడు. హిరణ్యాక్షుడు దానిని పట్టుకుందామంటే దొరకదు. రెండుకాళ్లసందు నుంచి దూరి తప్పించుకుని వెళుతోంది. అంతలో అన్నివైపులనుండి వచ్చి హిరణ్యాక్షుని మీద వరాహం దాడి చేస్తోంది. అల్పప్రాణిలా కనబడుతున్న పైకి కనిపించని శక్తులు కలిగిన వరాహంతో యుద్ధం చేసి అలసి చివరికి మరణించాడు హిరణ్యాక్షుడు.

అప్పుడు వెంటనే వరాహమూర్తి పాతాళంలో చుట్టగా పడివున్న భూమిని తన కోరలతో పైకి ఎత్తి యథాస్థానంలో ప్రతిష్ఠించాడు. అలా భూమిని ఉద్ధరించిన వరాహమూర్తిపై దేవతలందరూ పూల వర్షం కురిపించి స్తుతించారు.

విష్ణువు మరొక సందర్భంలో కూడా వరాహరూపం దాల్చవలసి వచ్చింది. అది అవతారం కాదు. రూపం మాత్రమే వరాహం. ఎప్పుడంటే అది కల్పాంతం ముగిసాక, కొత్త జగతికి ప్రారంభ సమయం. అంతవరకు జలమయమై ఉన్న బ్రహ్మాండాన్ని ఏడు ఊర్ధ్వభాగాలుగా, ఏడు అధోభాగాలుగా విభజించి ఆ యా లోకాల్లో అవసరమైన వనరులను సమకూర్చుతున్నాడు విష్ణువు. ఆ ప్రక్రియలో భాగంగా భూమిని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దాలనే తలంపుతో అనేక పర్వతాలు, నదులు, సముద్రాలను సమకూర్చుతున్నాడు. ఆభారాన్ని తాళలేక భూమి కిందికి కుంగి పోసాగింది. ఆ దశలో శ్రీమహావిష్ణువు వరాహరూపం ధరించి తన కోరలమీద భూమిని ఉంచుకున్నాడు. ఆ స్థితిలో భూమిని

తిరుప్పావడ సేవ



నేత్రదర్శనం

ప్రతి గురువారం శ్రీ వేంకటేశ్వర స్వామివారికి రెండవ అర్చనానంతరం జరిగే నివేదనే "తిరుప్పావడ సేవ" అనీ "అన్నకూటోత్సవ" మనీ అంటారు.

గురువారం ఉదయం 6 గంటలకు శ్రీస్వామివారి మూల విరాట్టుకు ఉన్న ఆభరణాలను అన్నిటినీ తీసివేస్తారు. పిదప నొసటి మీద ఉన్న నామాన్ని కూడా బాగా తగ్గించి నేత్రాలు స్పష్టంగా కనపడేటట్లు చేస్తారు. పిదప శ్రీస్వామివారికి ఎదురుగా బంగారు వాకిలి ముందర పెద్దశిఖరంలాగా పులిహోరరాశిని ఏర్పాటు చేస్తారు. పులిహోరతోపాటు జిలేబీలను, మురుకులను చక్కగా అమర్చి పూలతో అలంకరిస్తారు. పిదప ఈ పులిహోర రాశిని నేరుగా గర్భాలయంలోని స్వామివారికి నివేదిస్తారు.

ఈ సేవలో ఆర్జితం చెల్లించిన భక్తులు మాత్రమే పాల్గొనవచ్చు. ఈ సేవలో వేదపండితులు వేద పారాయణంతోపాటు శ్రీనివాసగద్యను పఠిస్తారు.

తర్వాత భక్తులందరికీ తిరుప్పావడసేవతోపాటు శ్రీవారి నేత్రదర్శనం పొందే అవకాశం కలుగుతుంది.

ఈ సేవ చేయించినవారికి, వారు చేసిన అన్నగత దోషాలు తొలగడమేగాక, వారికి వంశ పారంపర్యంగా అన్నసమృద్ధి కలుగుతుంది.

పూలంగిసేవ



ప్రతి గురువారం సాయంత్రం శ్రీవారికి జరిగే తోమాలసేవను "పూలంగిసేవ" అంటారు. అయితే ఈ సేవ మాత్రం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది. జియ్యంగారులు అందించే పూల మాలలతో అర్చకులు శ్రీవారి విగ్రహ మూర్తిని ఆపాద మస్తకం అలంకరిస్తారు. శ్రీస్వామి వారు పూల అంగీని తొడిగినట్లుగా వుంటారు. పూలంగిసేవ అలంకరణ అయిన తర్వాత ప్రతిగురువారం రాత్రి యాత్రికులు పూలంగి అలంకరణలో వున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారిని నయనానందంగా దర్శించి పులకించి పోతారు. సువాసనలు వెదజల్లే పూలంగి సేవలోవున్న స్వామి వారిని దర్శించినట్లైతే అనేక జన్మల్లో చేసిన పాపాలు, ఆ జన్మాంతర వాసనలన్నీ ఇట్టే నశిస్తాయి.

స్థిరంగా నిలుపడానికి అష్టదిగ్గజాలను ఆసరాగా ఏర్పరచి, వాటి తొండాల మీద భూమిని ప్రతిష్ఠించాడు. అప్పటినుంచి ఆదిగ్గజాలే భూమిగతి తప్పకుండా కాపాడుతున్నాయని పురాణకథనం. అలా అవతరించినటువంటి వరాహరూపాన్ని యజ్ఞవరాహరూపం అంటారు. రెండుసార్లు వరాహరూపం దాల్చడంవల్లనే వరాహ జయంతి విషయంలో కొంత సందిగ్ధం నెలకొంది.

సృష్టి ఆదిలో భూమిని సుప్రతిష్ఠితం చేయడానికి ఎత్తిన యజ్ఞవరాహ జయంతి చైత్రబహుళ త్రయోదశి నాడు. హిరణ్యాక్షుడి బారినుంచి భూమిని రక్షించడానికి ఏర్పడిన వరాహరూపజయంతి భాద్రపద శుక్ల తదియ అని గ్రంథాల ఆధారంగా వెల్లడవుతోంది.

శ్రీమహావిష్ణువు రాక్షసుడైన హిరణ్యాక్షుని సంహరించి వేంకటాచలానికి వచ్చి స్వామి పుష్కరిణిలో వెలసి, శ్రీ భూ నీళాదేవులను, క్రీడాపర్వతాన్ని గరుడునిచే తెప్పించుకొని తిరుమలలో వేంచేసినట్లు పౌరాణికుల వచనం.



శ్వేతవరాహకల్పంలో:-

"శ్రీమహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య
ఆద్యబ్రహ్మణః ద్వితీయ పరార్థే
శ్రీ శ్వేత వరాహ కల్పే వైవస్వత
మన్వన్తరే కలియుగే ప్రథమపాదే"

ఇది నిత్యం మనం అనేది, వినేది. మనం ప్రస్తుతం "శ్వేతవరాహకల్పం" లో ఉన్నాం. శాస్త్రప్రకారం కృత, త్రేత, ద్వాపర, కలియుగాలు అనే నాలుగు యుగాలు వెయ్యిమార్లు తిరిగివస్తే బ్రహ్మకు ఒక పగలు. ఒక పగలు, రాత్రి కలిస్తే ఒక రోజు. దానికే కల్పం అని పేరు. ప్రస్తుతం కల్పారంభంలో శ్రీహరి వరాహ అవతారాన్ని దాల్చాడు అని ఋషివచనం. అందుకే దీన్ని శ్వేతవరాహకల్పం' అని అంటున్నాం.

తిరుమలలో వరాహస్వామి ఆలయం స్వామి పుష్కరిణి వద్ద ఉంది. వరాహ రూపంలో ఉన్న విష్ణువుకు ప్రత్యేకంగా ఆలయాలు లేవు. ఆ తరువాతి అవతారమైన నరసింహావతారంతో కలిసి సింహాచలంలో వరాహలక్ష్మీనరసింహా స్వామిగా పూజలందుకొంటున్నాడు.

సెప్టెంబరు 2015

అనంత పద్మనాభవ్రతం

ఎమ్.లక్ష్మీ వెంకట్‌కుమార్, ఢిల్లీ, 9958719964

భూలోకంలో మానవులు దారిద్ర్యంతో కుమిలిపోతూవుండగా, అట్టి దారిద్ర్యాన్ని నుండి విముక్తిని పొందవచ్చుని, సూతుడు శౌనకాది మహర్షులకు తెలియ చేయుటకు ఈక్రింది వృత్తాంతాలను తెలియ చేశాడు. పూర్వం ధర్మరాజు తమ్ములతో కూడి అరణ్యవాసం చేసి, అనేక కష్టాలు ఎదుర్కొన్నాడు. ఒకనాడు అతడు శ్రీకృష్ణ పరమాత్మతో దేవా! మేము అరణ్యవాసం చేస్తూ దుఃఖంలో ఉన్నాం. ఈ దుఃఖం నుండి కడతేరడానికి ఉపాయాన్ని తెలుపమని కోరాడు. అందుకు గోపాలుడు ధర్మరాజా! జీవులందరి సర్వచింతలను పోగొట్టి వారికి శాంతిని యశస్సును కలిగించే వ్రతముంది. అది 'అనంతపద్మనాభవ్రతం'. ఈ వ్రతాన్ని భాద్రపద శుక్లపక్ష చతుర్థశినాడు పాటించాలి. ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి సుఖసౌఖ్యాలు యశస్సు సంతానప్రాప్తి కలుగుతాయని అన్నాడు.

ఇది విన్న కుంతీపుత్రుడు ఓ దేవదేవ! అనంతపద్మనాభుడు ఎవరు? శ్రీహరా? పరమేశ్వరుడా? బ్రహ్మా? అని ప్రశ్నించగా శ్రీకృష్ణుడు అనంతుడనగా నేనే! సూర్యగమనం వల్ల ఏర్పడే తిథులు, నక్షత్రాలు, పగలు, రాత్రి, ఋతువులు, మాసాలు, దినములు, అన్నీ నా స్వరూపమే. నేనే కాలస్వరూపుడను, భూభారం తగ్గించడానికి, అనంతుని పేర, దేవకీ, వసుదేవుల ఇంట జన్మించాను. నన్ను విష్ణువుగాను, కృష్ణుడుగాను, హరిహరుడుగాను, బ్రహ్మగాను, అనంతపద్మనాభుడుగాను సృష్టి స్థితి లయకారుడుగా, తెలుసుకోమని వివరిస్తూ నా హృదయంలో పదునాల్గుమంది ఇంద్రులు, అష్టవసువులు, ఏకాదశ రుద్రులు, ద్వాదశాదిత్యులు, సప్తఋషులు త్రిలోకాలు ఉన్నాయి. అప్పుడు ధర్మరాజు శ్రీకృష్ణునితో, ఈ అనంతపద్మనాభ వ్రతము ఎలా ఆచరించాలి, ఈ వ్రతఫలం

సెప్టెంబరు 27 అనంతపద్మనాభవ్రతం



శుక్రవారాభిషేకం



శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మూలమూర్తికి ప్రతి శుక్రవారం తెల్లవారు జామున 5 గంటలకు జరిగే అభిషేకమే శుక్రవారాభిషేకం.

ప్రతి శుక్రవారం విశేష ఉత్సవంగా జరుపబడే ఈ అభిషేకం క్రీ.శ.614 నుండే జరిగేదని తెలుస్తున్నది.

విశేష సందర్భాల్లో జరిగే ఈ శుక్రవారాభిషేకాన్ని, భగవద్రామానుజుల వారు శ్రీస్వామివారి వక్షఃస్థలంలో "బంగారు అలమేలుమంగ" ప్రతిమను అలంకరింపజేసిన శుక్రవారం మొదలుగా ఆనాటినుండి ప్రతి శుక్రవారంనాడు అభిషేకం జరిగేట్లు ఏర్పాటుచేశారట.

పునుగు, కస్తూరి, జవ్వాది మున్నగు సుగంధ పరిమళ ద్రవ్యాలతో ఆకాశగంగా తీర్థంతో సుమారు ఒక గంటపాటు అభిషేకం జరుగుతుంది. ఆ తర్వాత పసుపుతో శ్రీవారి వక్షః స్థలమ్మీది మహాలక్ష్మికి కూడ అభిషేకం జరుగుతుంది.

ఎప్పుడో ఏనాడో బ్రహ్మాది దేవతల కోరికమేరకు కలియుగ మానవులకోసం వెలసిన శ్రీనివాసుని యథాతథమైన రూపాన్ని వక్షఃస్థల లక్ష్మితో కూడ ఈ శుక్రవారాభిషేక సమయంలో మాత్రమే దర్శించ వీలవుతుంది.

అభిషేకం అయిన తర్వాత శ్రీస్వామివారిమెడలోవున్న బంగారు అలమేలుమంగకు కూడ అభిషేకం జరుగుతుంది.

అభిషేకానంతరం భక్తులందరి మీదా అభిషేకతీర్థాన్ని సంప్రోక్షించడంతో అభిషేకదర్శనం ముగుస్తుంది. శ్రీవారి శుక్రవారాభిషేక దర్శనంతో భక్తుల పాపాలన్నీ కడిగివేసినట్లుగా శుభ్రంగా తొలగడమేగాక, ఆరోగ్యం, ఐశ్వర్యం, సంపదలు సమృద్ధిగా కలుగుతాయి.

నిజపాద దర్శనం



ప్రతి శుక్రవారం అభిషేకానంతరం అభిషేక సేవలో పాల్గొన్న గృహస్థులు శ్రీస్వామివారిని దర్శించి వెళ్లిన తర్వాత 'నిజపాద దర్శనం' ప్రారంభ మవుతుంది.

ఆర్జిత రుసుమును చెల్లించిన భక్తులు ఈ సేవలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామివారి నిజ పాదాలను అంటే ఎలాంటి తొడుగులు లేకండా నిజపాదాలను దర్శించవచ్చు. ఈ దర్శనంలో మాత్రమే శ్రీవారి నిజపాదాలు దర్శించుటకు వీలు పడుతుంది. మిగిలిన వేళల్లో ఆ పాదాలు బంగారు తొడుగులతో విరాజిల్లుతూ ఉంటాయి. శ్రీవారి "పాదదర్శనం" తో పాపవిమోచనం అవుతుందని పురాణ ప్రశస్తి! అందుకే "పాద దర్శనం పాప విమోచనం" అన్న ప్రసిద్ధి ఏర్పడింది.

ఏమిటి ఏదైవాన్ని పూజించాలి. పూర్వం ఎవరెవరు ఈ వ్రతాన్ని ఆచరించి సుఖ పడ్డారు అని తెలియచేయమని కోరుతాడు.

కృతయుగంలో సుమంతుడు అనే సద్బ్రాహ్మణుడు ఉండేవాడు, అతని భార్య దీక్షాదేవి, భృగుమహర్షి పుత్రిక. వారికి శీల అనే కుమార్తె కల్గింది. అయితే శీల జన్మించిన తర్వాత దీక్షాదేవి మరణించింది. సుమంతుడు వైదిక కర్మలను విధులను బహుమానం ఇవ్వాలని సుమంతుడు భార్యను కోరగా ఇంట్లో ఏమీ లేదు అన్నది. విధిలేక పెండ్లికై మిగిలిన, సత్తుపిండిని మూట గట్టి కుమార్తెకు ఇచ్చి సాగనంపాడు. మార్గ మధ్యంలో సంధ్యావందనం తీర్చుకోడానికి, కౌండిన్యుడు నదికి వెళ్లాడు. ఆ రోజు అనంతపద్మనాభ చతుర్ధశి. ఒకచోట స్త్రీలు ఎర్రని చీరలు కట్టి పద్మనాభస్వామిని కొలుస్తూవుండగా, శీలదేవి వారివద్దకు వెళ్లి, మీరు ఏ వ్రతాన్ని ఆచరిస్తున్నారు, ఏదేవుని



నిర్వహించేందుకు అర్హతను పొందడానికి, కర్కశ అనే కన్యను పునర్వివాహమాడాడు. ఆమె కఠిన హృదయురాలు, గయ్యాళి. సుమంతుని పుత్రిక శీల పెరిగి పెద్దవుతూ జ్ఞానబుద్ధులతో దైవభక్తి పరాయణురాలై శ్రీహరిని నిష్ఠతో కొలుస్తూ ఉండేది. ఒకరోజు కౌండిన్యమహాముని దేశాటన చేస్తూ సుమంతుని గృహానికి వెళ్లాడు. అక్కడ శీలాదేవిని వివాహం చేసుకున్నాడు. కొన్నిరోజుల తర్వాత కౌండిన్యుడు భార్యా సమేతంగా స్వగృహానికి బయలుదేరాడు. అత్తగారింటికి వెళ్లే కుమార్తెకు ఏదైనా ప్రీతికి చేస్తున్నారు. ఏ విధంగా అచరించాలి, ఆచరించే దానివలన కల్గే ఫలితమేమని ప్రశ్నిస్తుంది, అప్పుడు ఆ స్త్రీలు అనంతపద్మనాభవ్రతం ఆచరిస్తే విలువ కట్టలేనంత ఫలం కల్గుతుంది. భాద్రపదశుక్ల చతుర్దశినాడు, నదీతీరానికి వెళ్లి స్నానం చేసి, శుచితో, వస్త్రాలు ధరించి ఒక ప్రదేశాన్ని అలికి తామరపుష్పము వంటి మండపం నిర్మించాలి, మండపాన్ని ముగ్గులతో, తోరణాలతో అలంకరించి, వేదికపై దక్షిణవైపున కలశాన్ని ప్రతిష్ఠించి, వేదిక నడుమ దర్భతో తీర్చి...

కృత్వాదర్భమయం దేవం శ్వేతద్వీపే స్థిరం హరిమ్
సమన్వితం సప్తఫణైః పింగలాక్షం చతుర్భుజం

అనే శ్లోకాన్ని పఠించి దేవుని పూజించి ప్రదక్షిణం చేసి 14 ముళ్లు కలిగిన, పసుపు కుంకుమలతో తడిసిన దారాన్ని స్వామి ముంగిట ఉంచి, 28 అరిసెలు స్వామికి నైవేద్యంగా పెట్టి స్వామి ముందు ఉంచిన దారాన్ని చేతికి కట్టుకొని, బ్రాహ్మణులకు దానధర్మాలు చేయాలి. తర్వాత మిగిలిన ప్రసాదాన్ని గృహస్థులు భుజించాలి అంతేకాక, వ్రతసామాగ్రి పద్నాలుగు సంఖ్యలో ఉండాలి అని తెలియచేశారు.

పుణ్యస్త్రీలు చెప్పిన వ్రతవిధానాలు విన్న కౌండిన్యమహర్షి భార్య శీలాదేవి, వెంటనే నదిలోకి పోయి, స్నానం చేసి, వ్రతదారాన్ని ధరించి స్త్రీల సహాయంతో వ్రతాన్ని ఆచరించింది. తండ్రి ఇచ్చిన సత్తుపిండిని బ్రాహ్మణులకు వాయనంగ సమర్పించింది. తరువాత ఆశ్రమానికి చేరుకుంది. వ్రత ప్రభావం వల్ల కౌండిన్యుని ఆశ్రమం ధన ధాన్యాలతో తులతూగింది. ఆ దంపతులు సుఖ సంతోషాలతో ప్రతియేట నియమం తప్పక, అనంత పద్మనాభవ్రతాన్ని ఆచరిస్తూ ఉండేవారు. అయితే ఒకరోజు కౌండిన్యుడు శీలాదేవి ధరించిన నోము దారాన్ని చూసి, ఇది ఎప్పుడు కట్టుకొన్నావు, ఎవరినైనా వశపరచుకోవడానికా అని భర్త దూషించాడు! స్వామి అనంతపద్మనాభ స్వామిని అర్చించినందువలన మనకు ఈ సిరిసంపదలన్నీ కల్గాయి అన్నది. అప్పుడు భర్త దుర్బుద్ధితో అనంతుడు ఎవరు అంటూ దూషించి ఆ దారాన్ని తెంచి, దూరంలో మండుతూఉన్న అగ్నిలో వేశాడు. అంతే కొంత కాలానికి, అతని సంపద, హరించిపోయింది, ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యింది. అతడు అడవులపాలౌతాడు. స్వామి జ్ఞాపకము వచ్చి ఆ దేవుణ్ణి చూడాలని తిరుగుతూ పిందెలు, కాయలు నిండిన ఒకమామిడిచెట్టును చూచి, దానిపై ఒక పక్షి కూడ లేకుండా పోవడంతో ఆశ్చర్యం చెందుతాడు. ఆ చెట్టుతో ఓ వృక్షమా! అనంతపద్మనాభుని చూశావా అనగా, ఆ చెట్టు నేను చూడలేదు అన్నది. అలాగే పచ్చగడ్డిలో ఊరికే నిలుచుని ఉన్న దూడతోను, ఉన్న ఆవును, ఒక ఎద్దుని, పుష్కలంగా నీటితో నిండిన రెండు సరస్సులను, ఒక గాడిదను, ఏనుగును, మీరు అనంతపద్మనాభుణ్ణి చూశారా అని ప్రశ్నిస్తాడు, ఆయన ఎవరో మీకు తెలుసా అని అడిగాడు. అవన్నీ ఆయన ఎవరో మాకు తెలియదని అన్నాయి. కౌండిన్యుడు అలసి ఒకచోట సొమ్మసిల్లి పడిపోయాడు. దయాళువు ఐన స్వామి భక్తునిపై కృప కల్గి వృద్ధ బ్రాహ్మణుని రూపంలో వచ్చి, అతన్ని లేపి, చేయి పట్టుకుని ఒక ఆశ్రమానికి తీసుకెళ్లాడు. ఆ ఆశ్రమం నవరత్న ఖచితమై, ధన, ధాన్యాలతో దేవనర్తకిలతో, కూడిఉంది. అక్కడ శ్రీహరి శంఖ చక్ర గదాధరియై, కౌండిన్యునికి అనంతపద్మనాభ రూపాన్ని దర్శనమిస్తాడు, కౌండిన్యుడు సంతోషంతో ఉక్కిరిబిక్కిరై శ్రీహరిని వేనోళ్ల స్తుతిస్తాడు. అనంతస్వామి తృప్తిచెంది ఓ బ్రాహ్మణోత్తమా నీభక్తికి మెచ్చాను, నీకు శాశ్వతంగా వైకుంఠప్రాప్తి కల్గిస్తున్నాను. అని దీవిస్తాడు. అప్పుడు కౌండిన్యుడు అడవిలో తాను చూచిన మామిడిచెట్టు, ఆవు, ఎద్దు, సరస్సులను, గాడిద, ఏనుగు, ఎవరు అని అడగగా, మామిడిచెట్టు పూర్వమొక విద్యావంతుడైన బ్రాహ్మణుడు, ఎవ్వరికీ

పక్షోత్సవాలు



తిరుమల శ్రీవారికి ప్రతి ఏకాదశి నాడు పక్షోత్సవం జరుగుతుంది. అయితే ఆనాడు విశేషంగా ఉత్సవాలు ఊరేగింపులు లేకపోయినా నివేదనలలో మాత్రం అన్నప్రసాదాలు తగ్గింపబడి, శ్రీస్వామి వారికి ప్రత్యేకంగా దోసెలు, సుండలు (గుగ్గిళ్లు) నివేదింపబడతాయి.

మాసోత్సవాలు (నక్షత్రోత్సవాలు)



తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రతినెలా ఆ యా నక్షత్ర దినాల్లో విశేషంగా కొన్ని ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇవి నెలకు ఒక్కమారే వస్తాయి కనుక వీటిని మాసోత్సవాలని కూడా అంటారు.

రోహిణీ నక్షత్రోత్సవం




ప్రతినెలా శ్రీకృష్ణుని జన్మ నక్షత్రమైన రోహిణి నాటి ఉదయం సుప్రభాతానంతరం భోగ శ్రీనివాస మూర్తితోపాటు రుక్మిణీ శ్రీకృష్ణులకు అభిషేకం జరుగుతుంది.

ఆ సాయంత్రం రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామి ఆలయం వెలుపలికి వచ్చి కొలువు మండపంలో జరిగే సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొంటారు. పిదప మహాప్రదక్షిణ మార్గంలో రుక్మిణీ శ్రీకృష్ణులకు ఊరేగింపు జరిగిన తర్వాత ఆలయంలో ప్రవేశిస్తారు. ఈ సేవను దర్శించిన వారందరికి అనగా 27 నక్షత్రాలవారికి నక్షత్రశాంతితోపాటు ముఖ్యంగా రోహిణి నక్షత్రశాంతి విశేషంగా జరుగుతుంది.

విద్యను బోధించనందువల్ల ఎవరికి ఉపయోగంలేని చెట్టుగాను, ఒక ధనవంతుడు బ్రాహ్మణులకు దానం చేయనందువల్ల, గడ్డితినడానికి నోరు రాని ఆవుగాను, చౌడు భూములను, బ్రాహ్మణులకు దానమిచ్చిన రాజు వృషభంగాను, రెండు సరస్సులు ఒకటి 'ధర్మం' రెండవది 'అధర్మం' ఒక మనిషి సదా, సాటివారిని దూషించడం వలన గాడిదగా మరొకవ్యక్తి తన పూర్వీకులు చేసిన ధర్మాలను విస్మరించినందువల్ల ఏనుగుగాను ఈ రూపంలో జన్మించారని తెలియచేస్తాడు. ఆకలితో కృంగి సొమ్మసిల్లిన నీకు నేను బ్రాహ్మణరూపంలో కనబడి నీకు దారి చూపించాను అని చెప్తాడు. నీవు 14 సంవత్సరాలు అనంతపద్మనాభవ్రతాన్ని ఆచరిస్తే నీకు ఆకాశంలో నక్షత్ర స్థానాన్ని కల్పిస్తానని చెప్పి శ్రీహరి అంతర్ధానమయ్యాడు.

కౌండిన్యుడు వరప్రభావంతో ఆశ్రమం చేరి జరిగిన విషయాన్ని భార్యతో చెప్పి 14 సంవత్సరాలు నిష్ఠతో అనంతపద్మనాభ వ్రతాన్ని ఆచరించి అంత్యకాలంలో నక్షత్రమండలాన్ని చేరాడు.



శ్రీకృష్ణుడు ధర్మరాజుతో, కౌండిన్యుడు నక్షత్రమండలంలో కనబడుతూ ఉంటాడు. అంతేగాక అగస్త్యమహర్షి ఈ వ్రతాన్ని ఆచరించి జగత్ప్రసిద్ధుడయ్యాడు. అలాగే పూర్వం సగర, దిలీప, భరత, హరిశ్చంద్ర జనక మహారాజులు ఈ వ్రతాన్ని ఆచరించి స్వర్గసౌఖ్యాలు పొందారని అన్నాడు, రుక్మిణీపతి. ఆంధ్రదేశంలో అందరూ ఈ వ్రతాన్ని ఎంతో పవిత్రంగా ఆచరిస్తారు.



16-09-2015 ధ్వజారోహణం (సాయంత్రం)



16-09-2015 పెద్దశేషవాహనం - రాత్రి



17-09-2015 చిన్నశేషవాహనం - పగలు


20-09-2015
గరుడవాహనం - రాత్రి
17-09-2015
హంసవాహనం - రాత్రి
18-09-2015
సింహవాహనం - పగలు
18-09-2015
ముత్యపుపందిరివాహనం - రాత్రి
19-09-2015
సర్వభూపాలవాహనం - రాత్రి
19-09-2015
కల్పవృక్షవాహనం - పగలు



22-09-2015
సూర్యప్రభవాహనం - పగలు



21-09-2015
గజవాహనం - రాత్రి



21-09-2015
హనుమద్వాహనం - పగలు




22-09-2015
చంద్రప్రభవాహనం - రాత్రి


24-09-2015
చక్రస్నానం - పగలు
23-09-2015
అశ్వవాహనం - రాత్రి
23-09-2015 రథోత్సవం - పగలు

శ్రీమహాగణపతి

కె.నాగవేణి, బళ్ళారి

మనభారతదేశంలో వేదకాలంనుండి గణపతి ఆరాధన ఉన్నట్లు గోచరిస్తుంది. వైదికకర్మలను ఉపక్రమించేటప్పుడు ''శ్రీగణాధిపతియే నమః'' అంటూ విఘ్నేశ్వరపూజతోనే ఆరంభిస్తారు. 'గ' అంటే జ్ఞానం అని అర్థం. కాబట్టి జ్ఞానస్వరూపుడు గణపతి. అందుకే గం – "గణపతయేనమః" అని గణపతి ఉపనిషత్ సూచిస్తుంది. గణపతి సగుణనిర్గుణ స్వరూపం గల తత్త్వమూర్తి. త్రిమూర్తులచే పూజింపబడే ఆది దేవుడు ప్రథముడు. అగ్ర గణ్యుడు.



సెప్టెంబరు 17 వినాయకచవితి

అధర్వణవేదంలో ఉన్న గణపతి ఉపనిషత్తు గణపతి తత్త్వాన్ని గురించి వాఙ్మయ స్వరూపుడుగా, చిన్మయుడుగా, సచ్చిదానంద మూర్తిగా, జ్ఞానవిజ్ఞాన మయుడుగా, విశ్వ సృష్టి స్థితిలయాలకు కారకుడుగా, పంచమహా భూతాది స్వరూపుడుగా, చతుర్విధ వాగ్రూపుడుగా, త్రిగుణాతీతుడుగా, నిత్యజ్ఞానక్రియా శక్తిస్వరూపుడుగా మూలాధారంలో సర్వదా ప్రకాశించేవాడుగా స్తుతిస్తుంది.

ఈయన రూపం ఏకదంతం, వక్రతుండం, గజముఖం చతుర్భుజాలతో పాశాంకుశ, అభయ, వరదముద్రలు దాల్చి, పెద్ద బొజ్జ కలిగి, చాటలవంటి చెవులతో ప్రకాశిస్తుంటాడు. శ్వేతవస్త్రం ధరించి, దేహం రక్తచందన లేపనముతో ఎర్రని పూవులతో పూజింపబడు లంబోదరుడు, విఘ్నవినాయకుడు.

ప్రతి ఆచారానికీ, వ్యవహారానికీ వెనుక ఒక మహత్తరమైన అర్థం, పరమార్థం దాగి ఉంటాయి. దానికి సంబంధించిన పరిపూర్ణజ్ఞానం మనకు ఉండాలి. ఆ జ్ఞానాన్ని మనకు కలిగించే దైవం గణపతియే. అందుకే ఏ పని చేసినా ముందు ఆయనను పూజించడం మన సంప్రదాయం. యజ్ఞ యాగాదు లైనా, పూజా పునస్కారా లైనా, వివిధ సంస్కారాలైనా, ప్రవేశ, ప్రవాసాలైనా, చివరకు యుద్ధానికి వెళ్ళవలసి వచ్చినా ముందు గణపతికి పూజ చేయాలి. ఆ పూజ కూడా విఘ్నాల నివారణకు చేయాలి. విఘ్నాలన్నవి అజ్ఞానం వలన కలుగాతాయి. అజ్ఞాని ఏ పనిచేసినా తగినంత ఆలోచనతో చేయడు. అందుకే విఘ్నాలు తప్పవు. గణపతి అంటే జ్ఞానానికి చిహ్నం. ప్రప్రథమంగా ఆయనను పూజించడం అంటే ఆ జ్ఞానాన్ని మనం పొందడానికే!

వినాయకుని రూపంలో మనకు కనిపించేది శుద్ధపరమాత్మతత్త్వం. ఆయన

ఆర్ద్రనక్షత్రోత్సవం



శ్రీ భగవద్రామానుజుల వారి అవతార నక్షత్రం ఆర్ద్ర నక్షత్రం నాటి సాయంత్రం రోజున శ్రీ మలయప్ప స్వామివారు 'సహస్ర దీపాలంకరణ సేవ' లో పాల్గొంటారు.

ఆరోజు భగవద్రామానుజుల వారు మరో పీఠాన్ని ఎక్కి శ్రీస్వామి వారికి అభిముఖంగా ఉంటూ తిరుమల తిరువీథుల్లో ఊరేగింప బడతారు.

ప్రత్యేకంగా మేషమాసంలోని ఆర్ద్ర నక్షత్రానికి ముందు పదిరోజుల నుంచి భాష్యకార్ల ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఆ పదిరోజులు శ్రీస్వామివారికి అభిముఖంగానే రామానుజులవారు ఊరేగింప బడతారు. ఆలయంలో భాష్యకారుల సన్నిధిలో శ్రీస్వామివారికి ఆస్థానం జరుగుతుంది. నివేదనానంతరం శ్రీస్వామివారి మాలలు రామానుజులకు సమర్పిస్తారు. అలాగే శ్రీస్వామి వారి శేషహారతి రామానుజులకు ఇవ్వబడుతుంది. ఈ దర్శనంతో 27 నక్షత్రాల వారికి నక్షత్ర శాంతితో పాటు విశేషంగా 'ఆర్ద్ర' నక్షత్ర శాంతి జరుగుతుంది.



బానకడుపు, చేటచెవులు, చిన్న కళ్ళు, ఏకదంతం, వక్రతుండం మొదలైనవన్నీ జ్ఞానానికి గల లక్షణాలకు చిహ్నాలు. పెద్దబొజ్జ జీవితంలో మంచిచెడు శుభా శుభ అనుభవాలను శాంతంగా ఉంచడానికి గుర్తు. సమస్తవిద్యలకు స్థానం బానకడుపు. చేటచెవులు తెలివి తేటలతో చక్కని శ్రవణానికి నిదర్శనం. కాబట్టి చేటచెవులు ఆయన బహుశ్రుతుడు అని తెలియజేస్తాయి. అంటే ఎంతో విన్నాడని అర్థం. పూర్వీకులు ఎక్కువగా విన్నవాడినే విద్యావంతుడు అనీ, ఎక్కువ చదివిన వాడినికాదు అని చెప్పారు. అందుకే పండితుని చెవులకు కుండలాలిచ్చి సత్కరించడం మన ఆచారం.



ఇక గణపతి కళ్ళు ఏనుగు కళ్ళు అని చెప్పారు. ఏనుగు కంటి పాపలలో ఒక విచిత్రమైన నిర్మాణం ఉంది. సన్నటి సూదిని కూడా అతితేలికగా ఏనుగు తీస్తుంది. ఇందుకు కారణం దాని కళ్ళకు ఏది కనబడినా ఉన్న దానికంటే పెద్దదిగా కనిపిస్తుంది. జ్ఞాని లక్షణం కూడా ఇదే. ఇతరులు అప్రధానంగా భావించి తేలిక చేసే విషయాలకు కూడా జ్ఞాని ప్రాధాన్యత ఇస్తాడు. ఇతరులను తనకంటే ఉన్నతులుగా భావిస్తాడు.

గణపతి పెద్దతల అత్యున్నతమైన జ్ఞానాన్ని తెలివితేటలను సూచిస్తుంది. తొండం వివేకానికి, విరిగిన దంతాలు ద్వంద్వాతీతస్థితికి సూచకం. కాబట్టి గణపతి ఏకదంతుడు. వ్యాసుడు అష్టాదశపురాణాల రచనకు లేఖకుడిగా గణపతినే నియమించాడు. ఆగకుండా చెప్పాలని గణపతి, చెప్పినవి అర్థం చేసుకుని రాయాలని వ్యాసుడు నియమం విధించుకున్నారు. గణపతి తనదంతాన్ని పెరికిదానితో పురాణాలను రాశాడంటారు.

గణపతిది వక్రతుండం. అది ప్రణవ వక్రతుండం. అకార ఉకార మకారాత్మకమైన ఓంకారం అది. సమస్తవిద్యలకు విజ్ఞానాలకు మూలం ప్రణవం. ఇది కూడా ఆయన సమస్త విద్యలకు అధినాథుడనేందుకు నిదర్శనం.

"శుక్లాంబర ధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్
సర్వ విఘ్నోపశాంతయే"

సాధారణంగా మనం నిత్యం పఠించే ప్రసిద్ధమైన, పవిత్రమైన ఈ గణేశ ధ్యానం శ్లోకంలో సర్వవ్యాప్తి అయిన గణేశుడే విష్ణువు అని చెప్పబడింది. గణపతి మూర్తీభవించిన యోగం. కుండలినీ శక్తిని స్ఫురింపజేయు సర్పమే ఆయన జందెం, నడుముకి సర్పమే అలంకారం, మూలాధారంలో మేల్కొనిన కుండలినీ శక్తి పాములవలె ఇడాపింగళనాడులలో సంచరిస్తూ సుషుమ్న ద్వారా షట్చక్రములు

పునర్వసు నక్షత్రోత్సవం



శ్రీరాముని జన్మనక్షత్రం పునర్వసు. ప్రతినెలా పునర్వసు రోజున సుప్రభాతానంతరం భోగ శ్రీనివాస మూర్తితోపాటు శ్రీ సీతారామ లక్ష్మణులకు అభిషేకం జరుగుతుంది. శ్రీరామ నవమిరోజు, ఆ మరునాడు దశమిరోజు బంగారు వాకిలిముందు శ్రీ సీతారామ లక్ష్మణులకు ఆస్థానం జరుగుతుంది.

ఆ సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవలో శ్రీ సీతారామ లక్ష్మణులు ఆజ్ఞాపాలక ఆంజనేయ స్వామి మాత్రమే పాల్గొంటారు. అనంతరం తిరుమల పురవీథుల్లో ఊరేగింపు జరిగిన తర్వాత శ్రీ సీతారామలక్ష్మణులు శ్రీ బేడీ ఆంజనేయస్వామి వారి వద్దకు రాగా, అక్కడ రాములవారి పూలమాలలను బేడీ ఆంజనేయ స్వామికి సమర్పించిన తర్వాత శేషహారతి ఇస్తారు.

పిదప శ్రీ సీతారామ లక్ష్మణులు ఆలయంలో ప్రవేశిస్తారు. ఈ సేవ దర్శనంతో 27 నక్షత్రాలవారికి నక్షత్ర శాంతితోపాటు, "పునర్వసు" వారికి విశేషంగా నక్షత్రశాంతి జరుగుతుంది.

దాటి సహస్రారం చేరునని, అదియే సిద్ధి అనీ, అప్పుడు బుద్ధి సహస్రదళాలతో వికసించి సర్వజ్ఞపరబ్రహ్మ అవుతాడు యోగి. ఈ సిద్ధిబుద్ధులే వినాయకుని భార్యలుగా పేర్కొంటారు. ఇది కూడా అలంకారమైన వర్ణన. జ్ఞానం వలన సిద్ధిబుద్ధులు, ఏర్పడతాయని అందులోని అంతరార్థం.

గణపతి 'ఓం' కారస్వరూపుడు. సమస్తగణములకు నాయకుడు. అందుకే ఆయనకు 'వినాయకుడు' అని పేరు. జగత్తు అంతా ఆయనలో, ఆయన జగత్తు అంతా వ్యాపించి ఉండటంవల్ల లంబోదరుడనీ, విష్ణువనీ, విఘ్నాలను తొలగించి కార్యసిద్ధి కలిగిస్తాడు అందుకే 'విఘ్నేశ్వరుడు' అనీ పేర్లు. ఆయన కేవలం పరబ్రహ్మంనందే అనుసంధానం అయినవాడు.



మనకు జ్ఞానార్జనం ఎంత ప్రధానమో, శారీరకమానసిక ఆరోగ్యాలు కూడా అంతే ప్రధానం. ధర్మసాధనాలు అన్నింటిలోనూ ముఖ్యమైన శరీరాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవాలి. అందుకే మనం చేసే పూజాపునస్కారాలు జపతపాల వెనుక ఆరోగ్యసూత్రాలు ఉన్నాయని విజ్ఞులకు తెలిసిన విషయమే. గణపతికి చేసే పూజలో ప్రధానమైనది ఏకవింశతి పత్రపూజ. ఇందులో వాడే ప్రతిఆకూ ఒక ఓషధియే. అందుకే దేవుని పూజిస్తే పుణ్యం వస్తుంది. పుణ్యమంటే ఆరోగ్యమే! పాపమంటే రోగమే!

గణేశమహిమ

గణపతి వేదమంత్రాలకు అధిపతి యని వేదాలు, ఉపనిషత్తులు అనేకవిధాల స్తుతించాయి. సమస్త కోటి మహామంత్రాలు గణపతి ఆగమమందే ఉన్నాయి. సృష్టికి ముందు, సృష్టి తర్వాత ప్రళయానంతరం కూడా సత్యస్వరూపుడై ప్రకాశించేవాడే గణపతి. గణపత్యుపనిషత్తు" పురాణాల ప్రకారం గణపతి ఆవిర్భావం బహు విచిత్రంగా ఉంటుంది. **"బ్రహ్మ విష్ణ్వాది గణానాం ఈశః"** అన్నట్లు బ్రహ్మ విష్ణు, మహేశ్వరులకు, ద్వాదశాదిత్యులకు, ఏకాదశరుద్రులకు అష్టవసువులకు, సకల గుణములకు, స్వరాలకు, సమూహాలకు విద్యలకు గణపతియే అధిపతి. అట్టి గణపతి అర్చనవల్ల శుభం, లాభం, పొందవచ్చును.

''అదౌ పూజ్యో గణాధిపః'' సర్వకార్యములందు తొలిగా పూజించదగిన వాడు. ''ఏకదంతాయ విద్మహే, వక్రతుండాయ ధీమహి తన్నోదంతిః ప్రచోదయాత్" అని గణపతిపై మనసు లగ్నం చేసి పూజించాలి. సకల కార్య సాధకుడు గణపతి. ఆయన ప్రతి అవయవం ప్రతి కదలిక లోకానికి పరమార్థాన్ని బోధిస్తూ ఉంటుంది.

భారతదేశం అంతటా అందరూ భాద్రపదశుద్ధచవితినాడు, మృత్తికతో చేసిన స్వామి ప్రతిమను అందరూ పూజిస్తారు. పృథివ్యాది పంచభూతాలలో మొదటిది మూలమైనది పృథివి. 'గణపతి

శ్రవణ నక్షత్రోత్సవం



శ్రీ వేంకటేశ్వరస్వామివారి అవతార నక్షత్రం శ్రవణం. శ్రవణం నాటి ఉదయం భోగ శ్రీనివాస మూర్తితోపాటు దేవేరులతో శ్రీ మలయప్పకు అభిషేకం జరుగు తుంది. అన్ని సేవలు అయిన తర్వాత ఆ సాయంత్రం శ్రీ మలయప్పస్వామి సహస్రదీపాలంకరణ సేవలో పాల్గొన్న పిదప పురవీథుల్లో ఊరేగింపబడి ఆలయం ప్రవేశిస్తారు.

తిరుమలలో శ్రవణ నక్షత్రానికి కొన్ని నెలల్లో విశేషంగా ఉత్సవాలు జరుపుతారు.

ప్రతి కన్యామాసంలోని శ్రవణ నాటికి ముగిసేట్లుగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. కార్తికమాసంలోని శ్రవణంనాడు శ్రీస్వామివారికి పుష్ప యాగోత్సవం నిర్వహిస్తారు. శ్రవణం నక్షత్రం రోజున శ్రీస్వామివారి సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొన్న తర్వాత పురవీథుల్లో ఊరేగింప బడతారు.

పున్నమి గరుడసేవ



కేవలం నక్షత్రోత్సవాలేగాక, ప్రతినెలా ప్రతి పున్నమినాటి రాత్రి పూట తిరుమలేశునికి "పున్నమి గరుడసేవ" నిర్వహిస్తారు. పున్నమి నాటి రాత్రి 7.00 గంటల సమయంలో వజ్రకవచ వజ్రకిరీటాది సర్వాభరణ భూషితుడైన శ్రీ మలయప్ప స్వామివారు బంగారు గరుడునిపై వేంచేసి, ఛత్రచామరాలతో, గజతురగ వృషభరాజులతో తిరుమల పురవీథుల్లో విహరిస్తూ దర్శనమిస్తారు.

పృథివీతత్వాత్మికుడు'. పార్వతి నలుగు పిండితో బొమ్మను చేసి దానికి ప్రాణం పోసి గణపతిని చేసినదన్న పురాణగాథ వెనుక ఈ అర్థముంది. గణపతి ఆఖువాహనుడు. ఆఖువంటే ఎలుక.

"ఓం ఓషధీవ తం తు నమః" అనేది విఘ్నేశ్వరుని సహస్రనామాలలో ఒకటి. ఈ తత్త్వం సమస్త ఓషధులకు ఆధారం. పత్రపుష్పాలతో వినాయకుని అర్చించడంలో ఎంతో శాస్త్రీయత ఉంది.

"యస్మాత్ బింబ ప్రతిబింబ కతయా ప్రణవాత్మకం జగత్ జాయత ఇతి జగతీ" అని గజః శబ్దవ్యుత్పత్తి కనిపిస్తుంది. గజశబ్దం బ్రహ్మవాచకంగా, ప్రణవాత్మక జగత్ వాచకంగానూ ఉంటుంది. గణపతిరూపం గజాకృతిగా, నరాకృతిగా ఉండటానికి కొన్ని కారణాలు ఉన్నాయి. తాత్వికదృష్టితో చూస్తే, గజాకృతి నిరుపాధిక బ్రహ్మ అనీ, నరాకృతి మాయా శబలమైన సోపాధిక బ్రహ్మ అని వేదవిదులు భావిస్తున్నారు. గణేశుని సోపాధిక, నిరుపాధిక రూపాలను గురించి గణేశ ఉపనిషత్తు ప్రతిపాదిస్తుంది.



గణేశ పురాణం, ముద్గల పురాణాలలో గణేశ మహిమ అనేక కథలుగా కనిపిస్తుంది. ఈ కథలన్నీ గణపతి సగుణ తత్వాన్ని వివరిస్తాయి. నిర్గుణ, నిరాకార పరబ్రహ్మగా, మానవులను ఉద్ధరించే దైవంగా గజాననం, వక్రతుండం, తదితర రూపాలలో గణేశుడు అవతరించినట్లు పురాణవాఙ్మయం చెబుతోంది.

పూర్వం భీమమహారాజు ఏకాక్ష గణపతి మంత్రజపం చేసి సంతానాన్ని పొందినట్లు, ఆయనే ఆ జపంవల్ల కుష్ఠరోగాన్ని పోగొట్టుకున్నట్లు గణేశ పురాణంలో పేర్కొనబడింది. ఇంద్రుడు గౌతమముని శాపంవల్ల పొందిన వేయికళ్ళ బాధనుండి విముక్తిని పొందింది గణేశుని ఆరాధనవల్లనే. ఇంద్రుడు గణపతి మంత్రాన్ని జపించి ముక్తినిపొందాడు. త్రిపురాసురవధ సమయంలో గణేశుడు పరమేశ్వరుడికి ప్రత్యక్షమై తన నామబీజం చేత అభిమంత్రించిన బాణమును సంధించుమని, అప్పుడు శత్రుజయం కలుగుతుందని చెప్పాడు. పరమశివుడు గణపతి ప్రదత్తమైన గణపతి సహస్రనామస్తోత్రాన్ని శ్రద్ధతో పఠించి శత్రుసంహారం చేశాడు.

వినాయకునిరూపంలో ఎన్నో విజ్ఞాన రహస్యాలు దాగి ఉన్నాయి. గణేశుడు ఏకదంతుడు. ఏక అనే శబ్దం చేత మాయ; దంత శబ్దంచేత ఈశ్వరుడు స్ఫురిస్తుంటారు. గణపతి చాటవంటి చెవులు కలిగినవాడు. ప్రాణుల పాపపుణ్యరూపమైన రజస్సును, మాలిన్యాన్ని దూరం చేసి నిర్మలమైన అంతఃకరణాన్ని ప్రసాదించే దేవుడు గణపతి. గణేశుడు మూషిక వాహనుడు. గణపతి వాహనమైన మూషికం ప్రాణుల అజ్ఞానాన్ని పోగొట్టే ఒక మహత్తరశక్తి.

వినాయకపూజ, వ్రతవిధానం

భాద్రపద శుక్లపక్షచవితినాడు సూర్యోదయానికి ముందే నిద్రలేచి కాలకృత్యాలను తీర్చుకుని, తలస్నానం చేయాలి. పరిశుద్ధమైన వస్త్రాలను ధరించాలి. ఇరవై ఒక్క ఆకులను, కోసుకువచ్చి, మట్టి లేదా పసుపుతో చేసిన వినాయకుని ప్రతిమను తయారు చేసుకోవాలి. ఒక పూజాపీటను చక్కగా శుభ్రం చేసి, దానికి పసుపురాసి కుంకుమ బొట్లు పెట్టి, అష్టదళపద్మాలముగ్గువేసి, దానిపై క్రొత్తవస్త్రాన్ని పరిచి, బియ్యాన్ని పోయాలి. దానిపై వినాయకుని ప్రతిమను ప్రతిష్ఠించాలి.

పాలవెల్లి, గొడుగులను అలంకరించాలి. వెలగ, బత్తాయి, అరటి, ద్రాక్ష, జామ, మొక్కజొన్న కంకెలు, కలువ, చామంతి, మొగలిపువ్వులు, మామిడి తోరణాలతో పాలవెల్లిని అలంకరించాలి.

దీపారాధన చేసి, ధూపదీప నైవేద్యాలను ఏర్పాటు చేసి వినాయక వ్రతాన్ని ప్రారంభించాలి. వినాయకుని వ్రతానికి సంబంధించినంత వరకు కలశపూజ, అష్టోత్తరశతనామాలు, షోడశోపచారాలు, ఆవాహనం, మధుపర్కం, దధిస్నానం, (ఆవు పెరుగుతో) ఘృతస్నానం (ఆవు నెయ్యితో) మధుస్నానం (తేనెతో) శర్కరస్నానం (పంచదారతో) ఫలోదకస్నానం (కొబ్బరినీళ్ళు, ఇతర ఫలరసాలతో) శుద్ధోదక స్నానం (కలశంలోని శుద్ధజలంతో) అభిషేకాలు జరపాలి. తరువాత వస్త్రం, యజ్ఞోపవీతం, గంధం, అక్షతలు, ఆభరణాలు, పుష్పాలను స్వామికి సమర్పించాలి.

అనంతరం పత్రపూజ మొదలు పెట్టాలి. మాసపత్రి, మారేడుఆకు, గరిక, ఉమ్మెత్త, రేగు, ఉత్తరేణు, నేరేడు, మామిడి, గన్నేరు, విష్ణుక్రాంతి, దానిమ్మ, దేవదారు, మరువం జాజి, అడవిమల్లె, జమ్మి, రావి, మద్ది, జిల్లేడు పత్రాలతో (ఏకవింశతి పత్రాలుపూలు) స్వామిని పూజించాలి. గరికతో కూడా పూజించాలి.



అర్చన అనంతరం అష్టోత్తర శతనామావళితో స్వామి పూజలు, మహానైవేద్యము, తాంబూలం, నీరాజనం, మంత్ర పుష్పం ఒకదాని తరువాత ఒకటి సమర్పించాలి. ప్రదక్షిణలు చేసి తర్పణం వదలాలి. అనంతరం పునఃపూజ స్వామికి ఇష్టమైన గరికతో చేయాలి. వినాయకుని వ్రతానికి సంబంధించిన కథను తప్పక వినాలి.

గణపతి నవరాత్రులు – ప్రతి గ్రామంలోను, పట్టణంలోను రకరకాల ఆకారాలలో ఉన్న గణపతి విగ్రహాలను ప్రతి వీధిలోను ప్రతిష్ఠించి పూజిస్తారు. గణపతిని తొమ్మిదిరోజుల అనంతరం నిమజ్జనం చేస్తారు.

గణపతి జ్ఞానసాగరుడు. అట్టి గణపతిని మనం పర్యావరణానికి హాని చేయని మట్టితో తయారుచేసిన విగ్రహాలకు

సంవత్సరోత్సవాలు

సప్తగిరీశునకు సంవత్సరానికి ఒక్కమారు మాత్రమే ఆయా విశేషదినాల్లో అయా ఉత్సవాలు జరుగుతున్నాయి. అవి -

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

కోయిల్ అనగా గుడి. ఆళ్వారు భగవంతునితో తాదాత్మ్యం పొందిన భక్తుడు. భక్తుడు భగవంతుణ్ణి తన హృదయంలో ప్రతిష్ఠించుకొన్నట్లే గుళ్లో దేవుణ్ణి ప్రతిష్ఠిస్తారు. అందుకే కోయిల్ ఆళ్వార్ అని గుడిని పిలవడం. తిరుమజ్జనమే తిరుమంజనం అయింది. తిరుమజ్జనం అనగా - మంగళస్నానం. ఆలయం అంతా శుద్ధి చేయడం అన్నమాట. తిరుమల శ్రీవారి ఆలయానికి సంవత్సరంలో నాలుగు మార్లు తిరుమంజనం జరుగుతుంది. ఉగాదికి ముందు, ఆణివర ఆస్థానానికి ముందు, బ్రహ్మోత్సవాలకు ముందు, వైకుంఠ ఏకాదశికి ముందు వచ్చే మంగళవారాల్లో శ్రీవారి ఆలయాన్ని శుభ్రంగా కడగడం అనే కోయిల్ ఆళ్వారు తిరుమంజనం జరుగుతుంది. ఇదొక మహాయజ్ఞంగా జరుగుతుంది.

గర్భాలయంలోని అన్ని ఉత్సవ విగ్రహాలు, బంగారు వెండిపాత్రలు బంగారు వాకిలి వరకు తెస్తారు. లోపల గోడలు పైకప్పులు ఇలా అంతటా కడిగి శుభ్రం చేస్తారు. చుట్టూ ఉన్న గుళ్లు కూడా శభ్రం చేస్తారు.

పిదప 'పరిమళాన్ని' ఆలయంలో గోడలకు పూస్తారు. నామంకోపు, శ్రీచూర్ణం, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, ఖిచిలిగడ్డ - వీటి మిశ్రమమే 'పరిమళం' అంటారు. ఈ పరిమళపు లేహ్యాన్ని అంతటా పూస్తారు.

ఈ సేవ ఆర్జితంగా కూడ ప్రవేశపెట్టబడింది. ఈ సేవలో పాల్గొన్న గృహస్థులకు దివ్యక్షేత్రంలోని ఆలయాన్ని పరిశుభ్రం చేసిన పుణ్యం కలుగుతుంది.

ఉగాది ఆస్థానం



ప్రతి సంవత్సరం తెలుగు ఉగాదినాడు, తెలుగువారి ఇలువేలుపు అయిన శ్రీ వేంకటేశ్వర స్వామికి 'ఉగాది ఆస్థానం జరుగుతుంది. ఆరోజు ఉదయం మొదటి ఘంట నివేదన అనంతరం శ్రీ మలయప్పస్వామి దేవేరులతో కూడా సర్వభూపాల వాహనంలో బంగారు వాకిలి ముందు వేంచేస్తారు. శ్రీవారి సేనాధిపతి విష్వక్సేనులవారు పక్కన దక్షిణాభిముఖంగా మరొక పీఠంపై వేంచేస్తారు.

విశేషంగా పట్టువస్త్ర సమర్పణ, ప్రసాద నివేదన అనంతరం, అక్షతారోపణ జరిగిన తర్వాత పంచాంగ శ్రవణం జరుగుతుంది. ఆనాటి తిథి వార నక్షత్రాలతో పాటు సంవత్సర ఫలాలు, దేశకాల వ్యవహారాది పంచాంగ వివరాలను శ్రీనివాసునికి విన్పించడం జరుగుతుంది.

చివరిగా కర్పూర నీరాజనాలు జరిగిన తర్వాత తీర్థప్రసాద వినియోగం జరుగుతుంది.

ప్రాముఖ్యతనిచ్చి, పర్యావరణ భద్రతకు సహకరించి, శాంతి, సౌభాగ్యాల కోసం పవిత్రహృదయంతో గణపతిని ఆరాధిస్తే, ఇహపరసౌఖ్యాలను పొందుతాము.

శుభకార్యాలలోనూ, పూజలలోను, వ్రతాలలోను విఘ్నాలు కలుగకుండా, ముందుగా వినాయకుడిని పూజిస్తాము. అందుకే వినాయకుడు ఆది పూజ్యుడు అయ్యాడు. అంతేకాకుండా విద్యారంభ సమయములందు, వివాహాది శుభకార్యములందు సుముఖ, ఏకదంత. కపిల, గజకర్ణిక, లంబోదర, వికట, విఘ్నరాజు, గణాధిప, ధూమకేతు, గణాధ్యాక్ష, పాలచంద్ర, గజానన,



వక్రతుండ, శూర్పకర్ణ, హేరంబ, స్కంధపూర్వజ అనే విఘ్ననాయకుని పదహారునామాలను ఉచ్చరించితే విఘ్నాలు కలుగవని మన నమ్మకం.

"వాతాపి గణపతిం భజే"

తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి

భక్తులకు సూచన

భక్తుల సౌకర్యార్థం తిరుమలలో వివిధ ప్రాంతాలలో నడుపబడుతున్న మినీ కల్యాణకట్టల్లో తలనీలాలు, కత్తెర్లు సమర్పించుటకు వసూలు చేస్తున్నరూ.10/- ల రుసుమును తేది.01-05-2015 నుండి తొలగించి పూర్తిగా ఉచితం చేయబడింది. కావున భక్తులు తలనీలాలు, కత్తెర్లు సమర్పించుటకు ప్రధానకల్యాణకట్టలోగాని, మినీకల్యాణకట్టల్లో గాని ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదు. భక్తులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఉపకార్యనిర్వహణాధికారి, కల్యాణకట్ట

తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివార్ల పవిత్రోత్సవ క్రమము


23-9-15	బుధ	పవిత్రోత్సవ ప్రా॥	అంకురార్పణ (రాత్రి)
24-9-15	గురు	పవిత్ర ప్రతిష్ఠ	భాద్రపదమాసంలో
25-9-15	శుక్ర	పవిత్ర సమర్పణ	శు. దశమి మొ॥ శు.త్రయోదశి
26-9-15	శని	పవిత్రోత్సవ సమాప్తి	వరకు జరుగును

వామన చరిత్ర

డా॥ అనప్పిండి సూర్యనారాయణమూర్తి, రాజమండ్రి

**నారాయణం నమస్కృత్య
నరం చైవ నరోత్తమమ్।
దేవీం సరస్వతీం వ్యాసం
తతో జయ ముదీరయేత్॥**

పురాణాలను అనుసరించి శ్రీమహావిష్ణుని అవతారాల్లో మొట్టమొదటి యోనిజమైన అవతారం వామనం. అందమైన శరీరం కలవాడని పొట్టిగా ఉండేవాడని కుటిలత్వం కలవాడని 'హ్రస్యతే ఇతి హ్రస్యతే అనేదాన్ని బట్టి నవ్వబడే శరీరం కలవాడని అర్థాలున్నాయి. శ్రీ మహావిష్ణువు దేవమాత అయిన అదితి గర్భం నుంచి పుట్టాడు. అద్భుతచేష్ట చేసినట్లుగా అందరూ చూస్తూ ఉండగానే వటువుగా అయ్యాడట. అంతేకాక సాక్షాత్తు విష్ణురూపంలోనే పుట్టాడు.



ఆరోజు శ్రవణద్వాదశిగా పిలిచే భాద్రపదశుక్ల ద్వాదశి సూర్యుడు మధ్యందినగతుడై ఉన్నాడు. అభిజిన్నక్షత్రంలో గ్రహాలన్నీ అనేక ఉత్తమ గుణాల్ని కలిగి ఉన్నాయి. అటువంటి ద్వాదశిని విజయ అని చెపుతారు. అలా వామనుడైన వటువుగా జన్మించిన స్వామికి, కశ్యపప్రజాపతిని ముందు పెట్టుకుని మహర్షులు జాతకర్మాదులను ఆచరించారు. ఆ బాలునికి నామకరణం చెయ్యలేదు. వామనుడికి ఉపనయన కర్మని ఆచరించారు. సూర్యుడు గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించాడు. బృహస్పతి బ్రహ్మ సూత్రాన్నిచ్చాడు. కశ్యపుడు మొలనూలునిచ్చాడు. భూమి కృష్ణాజినాన్ని ఇచ్చింది. వనస్పతి అయిన చంద్రుడు దండాన్ని ఇచ్చాడు. తల్లి ఆచ్ఛాదనం కోసం కౌపీనాన్నిచ్చింది. ఆకాశం ఛత్రాన్నిచ్చింది. బ్రహ్మకమండలాన్ని ఇచ్చాడు. సప్తమహర్షులు దర్భలను ఇచ్చారు. సరస్వతి అక్షమాలను ఇచ్చింది. కుబేరుడు భిక్షాపాత్రను ఇచ్చాడు. సాక్షాత్తు పార్వతీదేవి భిక్ష పెట్టింది. **"స బ్రహ్మవర్చసేనైవం సభాం సంభావితో వటుః"** ఆ వటువు బ్రహ్మవర్చస్సుతో ప్రకాశిస్తున్నాడు. ''అణోరణీయాన్ మహతో మహీయాన్'' "అంగుష్ఠమాత్రః పురుషః'' ఇత్యాది శ్రుతివాక్యాలకి ప్రమాణమే ఈ వామనావతారమని చెప్పవచ్చును.

సెప్టెంబరు 25 శ్రీవామన జయంతి

శ్రీరామనవమి ఆస్థానం



ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ నవమి రోజున బంగారు వాకిలి ముందు శ్రీరాములవారికి ఆస్థానం జరుగుతుంది. ఆ సాయంత్రం హనుమద్వాహనంపై ఊరేగింపు జరుగుతుంది. తరువాత బంగారు వాకిలి వద్ద సర్వభూపాల వాహనంలో వేంచేయబడిన శ్రీ సీతారామ లక్ష్మణులకు, హనుమంతునికి ఆస్థానం నివేదనలు, అక్షతారోపణ జరిగిన తర్వాత శ్రీ రామాయణంలోని శ్రీరామ జన్మవృత్తాంతం పురాణ ప్రవచనం జరుగుతుంది. పిదప మంగళ నీరాజనాలతో ఆస్థానం ముగుస్తుంది.

శ్రీరామ పట్టాభిషేకం



ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ దశమిరోజు సాయంత్రం తిరుమల పురవీథుల్లో శ్రీ సీతారామ లక్ష్మణులకు - అభిముఖంగా మరొక పీఠంపై ఆంజనేయుడు ఊరేగింప బడతాడు.

పిదప బంగారు వాకిలి ముందు శ్రీ సీతారామ లక్ష్మణులకు వీరికి ప్రక్కన ఒక్కొక్క పీఠంపై సుగ్రీవ, అంగద, హనుమంతులను వేంచేపు చేసిన తర్వాత ఆస్థానం జరుగుతుంది. అక్షతారోపణ నివేదన కార్యక్రమాలు అయిన తర్వాత శ్రీరామజననం నుండి పట్టాభిషేకం వరకు కథను ప్రవచనం చేస్తారు. పిదప మంగళ నీరాజనము, పట్టాభిషేకం ఉత్సవం ముగుస్తుంది. తీర్థప్రసాద వినియోగం జరుగుతుంది.

అవ్యక్తచిద్వ్యక్తమధారయద్ధరిః – అవ్యక్తమైన చైతన్యమైన శ్రీహరి వ్యక్త రూపమయ్యాడు. సుదర్శనావతారంలోను, నృసింహావతారంలోను, వామనావతారం లోను, శ్రీకృష్ణావతారం లోను మాత్రమే మనకి శ్రీమహావిష్ణువు విరాడ్రూపం కనిపిస్తుంది. అలాగే విష్ణుమాయా విలాసంకూడా ఈ మూడు అవతారాల్లోనే కనిపిస్తుంది.

శ్రీహరి యోగమాయచేత దేహాన్ని ధరించాడని కశ్యపప్రజాపతికి తెలుసు. అందుకే ఆయన జయ శబ్దంతో తన కొడుకు రూపంలో ఉన్న శ్రీహరిని స్వాగతించాడు. అదితి తన గర్భసంజాతుడైన ఆ పురుషోత్తముణ్ణి చూసి ఆశ్చర్యపడింది. అదితి గర్భంలోనే పుట్టడానికి కారణం – ఎనిమిదవ మన్వంతరంలో ఇంద్రసేనుడు అనే పేరు గలిగిన సార్వభౌముడు తన బలాతిశయంచేత బలి అని ప్రసిద్ధిని పొందాడు. అతడు ప్రహ్లాదుని మనుమడు విరోచనుడనే రాజు కొడుకు. దేవాసుర యుద్ధంలో ఇంద్రుడు బలిని ఓడించాడు. అప్పుడు శుక్రాచార్యుడు భృగువంశ సంజాతులైన బ్రాహ్మణులు అతనిచేత విశ్వజిద్యాగాన్ని మహాభిషేకాన్ని చేయించారు. ఆ యాగంలో హోమాగ్ని నుంచి బంగారురథం ఆవిర్భవించింది. ఇంద్రుని గుర్రాల్లాంటి గుర్రాలు, సింహకేతన మైన ధ్వజస్తంభం, దివ్యములైన ధనుర్బాణాలు లభించాయి. బ్రహ్మదేవుడు శాశ్వతయైన మాలను ఇచ్చాడు. శుక్రాచార్యుడు శంఖాన్ని ఇచ్చాడు. బ్రాహ్మణుల అనుగ్రహంచేత బలి యుద్ధపరికరాల్ని పొందాడు. ఈ బలంతో బలి ఇంద్రుడి మీదికి దండెత్తి వెళ్ళాడు. బలి చేస్తున్న దండయాత్రని, వాని బలాన్ని తెలుసుకుని దేవేంద్రుడు పదవిని విడిచి పారిపోయాడు. దేవమాత అయిన అదితి తన కుమారుల దుస్థితి తెలుసుకుని తన భర్త దగ్గరికి వెళ్ళి దేవతల దురవస్థల్ని చెప్పింది. దేవతలకి మేలు చెయ్యమని వేడుకుంది. అప్పుడు కశ్యపుడు జగత్తంతా విష్ణుమాయచేత బంధితమై ఉంది. భౌతికమైన దేహాన్నే ఆత్మ అని భ్రాంతిపొంది భార్యాపుత్రవ్యామోహంలో పడి సర్వవ్యాపక మైన పరమాత్మని తెలుసుకోలేకపోతున్నారని దీనానుకంపితులైన వాళ్ళకి విష్ణుసేవతప్ప వేరు మార్గంలేదని చెప్పాడు. ఆయన్ని సేవించే మార్గం చెప్పమని అదితి అడిగింది. అప్పుడు కశ్యపప్రజాపతి పయోవ్రత విధానాన్ని చెప్పి దాన్ని ఆచరించుమన్నాడు. కశ్యపుడు తెలిపిన మంత్రాన్ని పఠిస్తూ స్నానంచేసి ఉపవాసముండి రాత్రి జాగరణ చేసి పాడ్యమినాటినుంచి ఫాల్గుణశుక్ల ద్వాదశి వరకు పాలతో విష్ణువుని అభిషేకం చేస్తూ ఈ వ్రతాన్ని ఆచరించాలి. భర్త చెప్పిన విధంగా అదితి పయోవ్రతాన్ని శ్రద్ధతో ఆచరించింది. అప్పుడు సాక్షాత్తు శ్రీమహావిష్ణువే ఆమె గర్భంలో ప్రవేశించాడు. తన సహజ మాయాచ్ఛాదితమైన రూపంతోనే జన్మించాడు. నర్మదానది ఉత్తరతీరంలో భృగువత్సమనే క్షేత్రంలో బలిచక్రవర్తి యజ్ఞం చేస్తున్నాడు. వామనుడు ఆ యజ్ఞానికి వెళ్ళాడు. సూర్యుడో లేక అగ్నిదేవుడో లేక సనత్కుమారుడో వస్తున్నాడని యజ్ఞవాటిలో ఉన్నవాళ్ళందరు అనుకున్నారు. వామనుడు అక్కడికి చేరగా యజమాని అయిన బలి తేజస్సు, ఋత్విక్కులైన భార్గవుల తేజస్సుకూడా తగ్గిపోయింది.

వచ్చినవాడు పరిశుద్ధ బ్రహ్మచారి – పదహారేళ్ళలోపువాడు. బ్రాహ్మణ బాలుడు. భార్గవులతణ్ణి గురించి శిష్యులతో చర్చిస్తుండగా అతడు ప్రవేశించాడు. దండాన్ని గొడుగుని నీళ్ళు నింపిన కమండలాన్ని ధరించి ప్రవేశించాడు.

ముంజత్రాటిని మొలకు కట్టుకున్నాడు, యజ్ఞోపవీతధారుడయ్యాడు, కృష్ణాజినాన్ని ఉత్తరీయంగా వేసుకున్నాడు. అతడు సామాన్య వటువు కాడు. బలిచక్రవర్తితో పాటుగా ఋత్విక్కులు ఎదురువచ్చి స్వాగతం చెప్పారు.

బలి చేసిన ఈ యజ్ఞవిషయం వేరు వేరు పురాణాల్లో వేరు వేరు ప్రదేశాలు కనిపిస్తున్నాయి. వామన పురాణంలో కురుక్షేత్రంలోను, పద్మపురాణంలో పుష్కరతీర్థంలోను, స్కాందపురాణంలో ప్రభాసక్షేత్రంలోను, అగ్నిపురాణంలో హరిద్వారంలోను శ్రీమద్భాగవతంలో నర్మదానదీతీరంలో భృగువత్సంలోను జరిగినట్లుగా కనిపిస్తున్నాయి. బలిచక్రవర్తి బ్రాహ్మణ భక్తుడు, ఇప్పుడు యజ్ఞదీక్షలో



ఉన్నాడు. బ్రహ్మచారి పాదాల్ని కడిగి ఆ నీళ్ళని తన నెత్తిమీద చల్లుకున్నాడు. ఆ కాళ్ళు కూడా సామాన్యమైనవి కావు. మంగళప్రదములైనవి. ఎంతో వినయంగా భక్తితో స్వాగతం పలికి తన పితృదేవతలు, తన యజ్ఞం, హోమాగ్నులు ధన్యములయ్యాయని సంతోషాన్ని తెలిపి గో, కాంచన, వస్తు, స్త్రీ, గ్రామ, రాజ్యాల్లో కావలసినది కోరుకోమన్నాడు. విష్ణువునకా మాటలు ధర్మయుక్తాలుగా, సునూనృతాలుగా అనిపించాయి. అతడు యాచకునిగా వచ్చాడు. బలి పూర్వీకుల ఔన్నత్యాన్ని ప్రశంసించాడు. నీవు గృహస్థ ధర్మాన్ని చక్కగా నిర్వర్తిస్తున్నావని అన్నాడు.

తన పాదాలతో సమానమైన మూడడుగుల భూమిని కోరుతున్నానన్నాడు. ఆ పాదాల కొలత ఆయనకి మాత్రమే తెలుసు. బలి అజ్ఞానంలోనే ఉన్నాడు. అహంకారంతో ఉన్నాడు. ఆ వచ్చిన వటువుని అజ్ఞానిగా భావించాడు. మూఢత్వంతో అడగడం తెలియక అడుగుతున్నావని హేళన చేశాడు. తన దగ్గరికి యాచనకి వచ్చినవాడు మరివేరొకణ్ణి యాచించకూడదని చెప్పాడు. అంతా తనదే అన్నాడు.

కాని వామనుడు ఎంతవరకు సంపాదించాలో చెప్పాడు. ఇంద్రియాలు సంతృప్తిని పొందవు. ఎంత పొందినా ఇంకా కావాలంటాయి. అసంతృప్తాలైన ఇంద్రియాలకి సప్తద్వీపాల్ని ఇచ్చినప్పటకీ సంతృప్తిని పొందవు. లభించినదానితో తృప్తిపడేవాడే సుఖాన్ని అనుభవిస్తాడు. నాకు మూడడుగుల నేల సరిపోతుందన్నాడు. బలిచక్రవర్తి మూడడుగుల నేలని దానం

వసంతోత్సవాలు



ప్రతి సంవత్సరం చైత్ర పూర్ణిమకు ముగిసేటట్లుగా మూడు రోజుల పాటు తిరుమలలో వార్షిక వసంతోత్సవాలు నిర్వహిస్తారు.

చైత్రశుద్ధ త్రయోదశి రోజు ఉదయం శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్పస్వామి ఆలయానికి నైరృతి మూలలో వున్న వసంత మండపానికి వేంచేయగా వసంతోత్సవ అభిషేకాలు నివేదన ఆస్థానాలు జరుగుతాయి. పిదప ఆలయాన్ని చేరుకొంటారు.

రెండవరోజు శ్రీ మలయప్ప స్వామికి బంగారు రథోత్సవం జరిగిన తర్వాత మళ్లీ ముందురోజు మాదిరే వసంతమండపంలో వసంతోత్సవం జరుగుతుంది.

మూడవరోజు శ్రీ మలయప్ప స్వామితోపాటు, వేర్వేరు పల్లకీలలో రుక్మిణీ శ్రీకృష్ణులు, శ్రీ సీతారామ లక్ష్మణులు కూడా వసంతమండపానికి ఊరేగింపుగా వెళ్ళి వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని ఆ సాయంత్రం ఆలయానికి చేరుకొంటారు.

ఆర్జితంగా జరిగే ఈ వార్షిక వసంతోత్సవాల్లో భక్తులు పాలు పంచుకోవచ్చు. వసంతోత్సవం చేయించిన భక్తులకు తీవ్రమైన రోగాలు తగ్గి, ఆరోగ్యం సిద్ధిస్తుంది.

శ్రీ పద్మావతీ పరిణయోత్సవాలు



వైశాఖ శుద్ధ దశమినాడు పద్మావతీ శ్రీనివాసుల పరిణయోత్సవ దినం. ఆ దినాన్ని పురస్కరించుకొని 1992 నుంచి మూడు రోజులపాటు 'పద్మావతీ పరిణయోత్సవాలు' తిరుమలలో జరుపబడుతున్నాయి.

ముందురోజు వైశాఖశుద్ధ నవమిరోజు సాయంత్రం శ్రీ వేంకటేశ్వర స్వామి గజవాహనంపై, శ్రీదేవి భూదేవులు పల్లకిపై వేంచేసి, ఊరేగింపుగా నారాయణగిరి ఉద్యానవనం చేరుకోగా అక్కడ పరిణయోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతాయి. సంగీతకచ్చేరీలు ఆస్థానం జరిగిన తర్వాత శ్రీ స్వామివారు దేవేరులతో కలిసి ఆలయం చేరుకొంటారు.

అలాగే రెండవరోజు వైశాఖ శుద్ధ దశమిరోజు అశ్వవాహనంపైన, మూడవరోజు వైశాఖ శుద్ధ ఏకాదశి గరుడవాహనంపైన వేంచేయగా, పల్లకిలో శ్రీదేవిభూదేవులు వేంచేస్తారు. నారాయణగిరి ఉద్యానవనంలో పరిణయోత్సవ వేడుకలు మొదటిరోజు మాదిరిగానే రెండవ, మూడవ రోజున కూడా నిర్వహిస్తారు. శ్రీ పద్మావతీ పరిణయోత్సవ వేడుకలు దర్శించిన భక్తుల ఇండ్లలో వివాహాది శుభకార్యాలు సిద్ధిస్తాయి.

ఆర్జిత రుసుమును చెల్లించిన భక్తులు ఈ సేవల్లో పాల్గొనవచ్చును.

చెయ్యడానికి జలపాత్రని తీసుకున్నాడు. లోకంలో దానగుణాన్ని మించిన మంచిగుణం మరొకటి లేదు. దాన్ని ఆచరించడం చాలా కష్టం. అనేక ఆటంకాలు కలుగుతాయి. ముందుగా లోభం అడ్డువస్తుంది. దాన్ని అతిక్రమించాలి. అలాగే బలిచక్రవర్తి చేసే దానానికి శుక్రాచార్యుడు అడ్డుపెట్టాడు. వచ్చినవాడు విష్ణువే అని చెప్పాడు. అతడు చేసే దానం వలన పాలితులైన రాక్షసులకు ప్రమాదం సంభవిస్తుందన్నాడు. అతని స్థానం, ఐశ్వర్యం తేజస్సు, కీర్తి అంతా దేవేంద్రుని వశమైపోతుందని చెప్పాడు. ధనాన్ని అయిదు విధాలుగా విభజించి ఖర్చు చెయ్యాలని చెపుతూ ధర్మానికి, అర్థానికి, కామానికి, బంధువులకి, కీర్తివ్యాపించడానికి అనే అయిదు విభాగాలు చెప్పాడు. యాచకుడు అడిగినప్పుడు ఓమ్ – సరే అనడం అనృతం కాదన్నాడు. లేదనడమే అనృతమవుతుందని చెప్పాడు. అయితే అసత్యానికి బలి అంగీకరించలేదు.



మేరుపర్వతభారాన్నైనా సహిస్తానుగాని అసత్యభారాన్ని సహించలేనని భూమి చెప్పింది. అందుచేత భూమికి తాను భారంకాకూడదన్నాడు. బ్రాహ్మణశక్తి అతణ్ణి ప్రలోభానికి లొంగనీయలేదు. వచ్చినవాడు విష్ణువే అని గురువు చెప్పిన మాటని సంతోషంగ స్వీకరించాడు. అతడడిగిన భూమిని దానం చెయ్యాలనే దీక్ష మరింత పటిష్ఠమైంది. యజ్ఞాలచేత, క్రతువులచేత మహాపురుషులు ఆరాధించగా పొందే శ్రీమహావిష్ణువు తనకి కేవలం మూడు అడుగుల భూమినివ్వడం ద్వారా మాత్రమే లభిస్తున్నాడని చెప్పి, ఆయన తనని రక్షించినా, శిక్షించినా బాధపడనని చెప్పాడు. నేను చావుకి భయపడను, దారిద్ర్యానికి భయపడను, దుఃఖ సముద్రానికి కూడా భయపడను అని నిశ్చయ బుద్ధితో చెప్పాడు. గురువైన శుక్రాచార్యునికి కోపం వచ్చింది. నువ్వు పండితుణ్నని అనుకుంటున్నావు. అజ్ఞానం నీలో పూర్తిగా నిండిపోయింది. గర్వం పెరిగింది. నా ఆజ్ఞని ధిక్కరించావు కాబట్టి ఐశ్వర్యంనుంచి భ్రష్టుడవుతావని శపించాడు. అయినా బలి భయపడలేదు. దానమివ్వడానికే సిద్ధపడ్డాడు.

బలి భార్య వింధ్యావళి బంగారపు కలశంతో నీళ్ళు తెచ్చింది. ఆమె నీళ్ళని పోస్తుండగా బలి వామనుని పాదాలు కడిగాడు. ధారాపూర్వకంగా దానం చేస్తున్నాడు. తీసుకునేవాడు విష్ణువే అని తెలిసినప్పటికి ఎంతైనా ఇస్తాననే అహంకారం ఇంకా బలిలో తగ్గలేదు. వామనుడు పెరిగిపోయాడు. మొదటి అడుగు భూమిని ధారాదత్తం చేశాడు. ఆ

అడుగు ప్రమాణాన్ని వామనుడు చూపించాడు. త్రిగుణాత్మకమైన పరిణామశీలమైన జగత్తునంతా తన శరీరంచేత వ్యాపించాడు. భూమి, ఆకాశం, దిక్కులు, ద్యులోకము, సముద్రాలు, సుర, నర, తిర్యక్కులు, అతని శరీరంలో ఇమిడి ఉన్నారు.

స్వర్లోక, మహర్లోక, జనోలోక, తపోలోక, సత్యలోకాలకి వ్యాపింపచేశాడు. రాక్షస సమూహమంతా ఇది విష్ణుమాయ తప్ప వచ్చిన యాచకుడు సాధారణ యాచకుడు కాదని, తమ సర్వస్వాన్ని దేవేంద్రునకి ఇవ్వడానికే విష్ణువీరూపంలో వచ్చాడని ఆయుధాల్ని ధరించి త్రివిక్రమునిపైకి



విశ్వమంతా నిండిపోయిన విరాడ్రూపాన్ని బలి దర్శించాడు. ఆయన శంఖ, చక్ర, గదా, ఖడ్గాల్ని ధరించాడు. లోకపాలకులందరితోపాటుగా ఆయన పార్షదులైన సునందాదులు స్తోత్రం చేస్తున్నారు. ఒక అడుగుతో భూమండలాన్ని రెండవ అడుగుతో ఊర్ధ్వలోకాలైన భువర్లోక,

యుద్ధానికి సిద్ధపడ్డారు. విష్వక్సేనాది విష్ణుసైన్యంకూడా ఆయుధాల్ని ధరించారు. బలి తమ సైన్యాన్ని నివారించాడు. తమ ప్రభువు మాటని విని రాక్షసులందరు రసాతలానికి వెళ్ళిపోయారు. గరుడుడు బలిని వారుణ పాశాలతో బంధించాడు. అప్పుడా వటువు బలిని అడిగాడు. నువ్వు

జ్యేష్ఠాభిషేకం



ప్రతి సంవత్సరం జ్యేష్ఠ మాసంలో జ్యేష్ఠానక్షత్రానికి ముగిసేట్లుగా మూడు రోజులపాటు తిరుమల శ్రీవారికి జ్యేష్ఠాభిషేకం సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపంలో జరుగుతుంది. దీన్నే “అభిదేయక అభిషేకం” అంటారు.

తరతరాలుగా అభిషేకాదులతో అత్యంత ప్రాచీనము లైన శ్రీ స్వామివారి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షించే నిమిత్తం ఏర్పాటు చేసిన ఉత్సవమే ఇది. ఇది మూడురోజులపాటు నిర్వహించబడుతున్నది.

మొదటిరోజు శ్రీ మలయప్పకు వున్న బంగారు కవచాన్ని తీసివేసి, హోమాలు అభిషేకాలు పంచామృత స్నపన తిరుమంజనాదులు జరిగిన తర్వాత శ్రీస్వామివారికి వజ్రకవచం అలంకరించి పురవీథుల్లో ఊరేగిస్తారు.

యథాక్రమంగా రెండవరోజు ముత్యాల కవచ సమర్పణ చేసి ఊరేగిస్తారు. మూడవరోజు కూడ తిరుమంజనాదులు పూర్తిచేసి, బంగారు కవచాన్ని సమర్పించి ఊరేగింపు చేస్తారు. ఈ బంగారు కవచ సమర్పణ మళ్లీ జ్యేష్ఠాభిషేకంలోనే తీస్తారు. అంతవరకు సంవత్సరం పొడవునా శ్రీవారు బంగారు కవచంతోనే వుంటారు.

ఆర్జిత సేవగా నిర్వహింప బడుతున్న ఈ ఉత్సవంలో భక్తులు పాల్గొనవచ్చు. ఈ సేవలో పాల్గొన్న భక్తులను కవచంలాగా స్వామి రక్షిస్తాడు.

ఆణివర ఆస్థానం



ప్రతి సంవత్సరం దక్షిణాయన పుణ్యకాలం, కర్కాటక సంక్రాంతి నాడు తిరుమలలో "ఆణివర ఆస్థానం" అనే ఉత్సవం జరుగుతుంది. తమిళుల ఆణిమాసం చివరిరోజున జరిగే ఆస్థానం కనుక దీన్ని "ఆణివర ఆస్థానం" అంటారు. ప్రతి సంవత్సరం జూలై నెలలో ఈ ఆస్థానం జరుగుతుంది.

పూర్వం దేవస్థానం వారి ఆదాయవ్యయాలు, నిలువలు, మున్నగు సంవత్సర లెక్కలు ఈ ఆణివర ఆస్థానం రోజున ప్రారంభమయ్యేవి. ప్రస్తుతం వర్తమాన లెక్కల ప్రకారం "బడ్జెట్" ఏప్రిల్‌కు మార్పు చేయబడింది. అయినా ఆ ఉత్సవం అలాగే కొనసాగుతూ ఉంది.

ఆరోజు బంగారు వాకిలి ముందు సర్వభూపాల వాహనంలో శ్రీదేవి, భూదేవులతో శ్రీ మలయప్ప స్వామివారిని వేంచేపు చేస్తారు. మరొక పల్లకిపై విష్వక్సేనులవారిని వేంచేపు చేసిన పిదప ఘనంగా వస్త్రసమర్పణ, నివేదనలు జరుగుతాయి. పిదప అక్షతారోపణ జరిగిన తర్వాత కార్య నిర్వహణాధికారికి దేవస్థానం బీగాల గుత్తిని తగిలించి హారతి, శఠారులను ఇస్తారు. ఆ తర్వాత ప్రసాద వితరణ జరుగుతుంది.

బంగారు వాకిలి ముందు జరిగే ఆణివర ఆస్థానంలో అర్చకులు, జియ్యంగార్లు అధికారులు దేవస్థానం ఉద్యోగులు మాత్రమే పాల్గొంటారు.

మూడు అడుగుల భూమిని ఇస్తానన్నావు. ఒక పాదంతో భూమ్యంత రిక్షాల్ని ఆక్ర మించాను. రెండవ పాదంతో సత్యలోకపర్యంతం ఆక్రమించాను. మరి మూడవదాన్ని ఇమ్మన్నాడు.

ఇంక నీదగ్గరేమీలేదు. నీకు అసత్యదోషం తగులుతుంది. దాని ఫలితాన్ని అనుభవిస్తావని చెపుతుండగా, బలి బాధ పడలేదు, సరిగదా తాను అసత్య మాడాడనే మాటని సహించలే నన్నాడు. అప్పుడతనిలో కొంత జ్ఞానం కలిగింది. లోకాలు, రాజ్యాలు ఏవీ తనవి కావని తెలుసు కున్నాడు. నా అహం కారం నశించిందని అంగీ కరించాడు. కానీ శరీరం తనదికాదనే జ్ఞానం అతనిలో కలగలేదు. తనవే అనుకున్న భూమ్యాది ఊర్ధ్వ లోకాల నన్నింటినీ నేనే ఆక్రమించానని చెప్పిన వామనుని మాటలచేత మమకారాన్ని కూడా విడిచిపెట్టమని వామనుడే పరోక్షంగా చెప్పాడు. మూడవ అడుగుని తనపై ఉంచమన్నాడు. ఆ సమయంలో మహా భక్తుడు, బలి పితామహుడైన ప్రహ్లాదుడు వచ్చి శ్రీమహావిష్ణువుని ప్రార్థించాడు. విష్ణువు ప్రసన్నుడయ్యాడు. ప్రహ్లాదుని ప్రార్థనచేత బలిని వారుణ పాశాల నుంచి విముక్తుణ్ణి చేశాడు. అంటే ఐహికమైన సంసారబంధాల నుంచి విముక్తి కలిగించాడని భావించవచ్చును. అయితే అతనిలో స్వాభిమానం, దేహాభిమానం నశించలేదు. బంధాలు, నరకం, పదచ్యుతులకు కూడా భయపడని తాను అపకీర్తికి భయ పడతానని చెప్పాడు. ఇంకా కీర్తిమీద మమకారం చావలేదు. అన్నీ విష్ణువే ఆక్రమించి ఉన్నప్పుడు అతడే అంతర్యామి అని గ్రహించలేకపోయాడు. ఇంకా శిరసు తనదే అనే భ్రాంతితో ఉన్నాడు. అందుచేతనే మూడవ అడుగుని తనశిరసుపై ఉంచమన్నాడు.

అన్నీ నేనే ఇస్తాను. నా దగ్గరికి వచ్చినవాడు మరొకణ్ణి యాచించ దానికి వీలులేదని చెప్పే బలి అహంకారాన్ని భూవ్యాకాశాలను ఒక పాదంతో




ఆక్రమించడం ద్వారా నేను అనుకోవడం అజ్ఞానమే అని, దానినుంచి జీవుడు బయట పడాలని సూచించాడు. ఇంద్రాది సత్యలోకపర్యంతం తన ఆధీనంలోనే ఉన్నాయి. వాటినన్నింటినీ తనవే అనే మమకారాన్ని రెండవ పాదంతో పరమాత్మ ఆక్రమించాడు. సర్వవ్యాపకుడని తెలిసినప్పటికి అపకీర్తికి భయపడతాను. నా ప్రాణం పోయినా నాకు భయంలేదు. నా శిరస్సుపై మూడవపాదాన్ని ఉంచమని చెప్పి తనదేహాభిమానాన్ని విడిచిపెట్టని అజ్ఞానం నుంచి విముక్తుణ్ణి చెయ్యడమే మూడవ పాదం. ఈ దృక్పథంతో వామన చరిత్రని పరిశీలిస్తే మూడడుగుల ఆంతర్యాన్ని గ్రహించవచ్చును. పరమాత్మ ముముక్షువైన వానికి మోక్షాన్ని ఇస్తాడు. బలి ఆంతర్యాన్ని గ్రహించినవాడై సుతలానికి ఆధిపత్యాన్ని వహించమన్నాడు. అది విశ్వకర్మ నిర్మితమైనది. అక్కడ తాను స్వయంగా ద్వారపాలకునిగా ఉంటానన్నాడు. అంటే జీవుడు తానుగా ఉన్నంతవరకు పరమాత్ముడు రక్షిస్తూనే ఉంటాడని తెలుస్తున్నది. గరుడుడు నాగపాశబద్ధుణ్ణి చెయ్యడంలో ఆంతర్యంకూడ ఇదే కావచ్చును. భ్రాంతిమంతమైన శరీరాన్ని విడిచినప్పటికి నాగబంధంతో బలిఇంకా భోగాల్ని అనుభవించాలని పరమాత్మ నిర్ణయం. జీవుడే రూపంలో ఉన్నప్పటికి పరమాత్మ అంతర్యామిగానే ఉంటాడు. ఆత్మతత్త్వజ్ఞానాన్ని పొందేవరకు ఆ జీవరక్షణాభారాన్ని తాను వహిస్తాడు. అందుకే దుర్గ రక్షకునిగా ఉంటానని చెప్పాడు. బలి భౌతికశరీరం భూమిపైనే ఉంటుందికానీ రసాతలంలో ఉండడం సాధ్యంకాదుకదా. అతని రసాతలదేహమనే దుర్గానికి పరమాత్మ రక్షకుడయ్యాడు. అంతేకాక ఊర్ధ్వగతిని కల్పించడానికి సావర్ణిమన్వంతరంలో ఇంద్రపదవిని పొందిన తరువాత మోక్షం లభిస్తుందని పరమాత్మ ఆదేశించాడు. ధ్రువుడు, ప్రహ్లాదుడు వంటి మహాభక్తుల వరుసలో నిలిపాడు.

పరమాత్మ ఎవణ్ణి అనుగ్రహిస్తాడో వాడి సంపదల్ని ఆయనే తీసుకుంటాడట. ఎందుకంటే సంపదలచేత వినయం నశిస్తుంది. వినయాన్ని కోల్పోయిన వ్యక్తి లోకాన్ని అవమానిస్తాడు. చివరికి పరమాత్ముని కూడా అవమానిస్తాడట.

నేను, నాది అనే భావాలు తగ్గి జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం చేస్తున్నాను అనుకుని జ్ఞానంతో విహితములైన కర్మల్ని ఆచరిస్తూ బంధవిముక్తికి సాధనాలను అన్వేషించడమే వామనావతార కథా సారాంశము.

పుష్పపల్లకి



జూలై నెలలో జరిగే ఆణివర ఆస్థానం సందర్భంగా ఆ సాయంత్రం తిరుమల పురవీథుల్లో దేవేరులతో కూడిన శ్రీ మలయప్పస్వామికి పుష్పపల్లకిలో ఊరేగింపు జరుగుతుంది.

వివిధ పుష్పమాలలతో అత్యంత అందంగా అలంకరింప బడిన పుష్పరథంలాంటి పల్లకిలో శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్పస్వామివారి తిరువీథ్యుత్సవం చూచి తీరవలసిందే కాని వర్ణించడానికి సాధ్యం కాదు.

ఆర్జితరుసుమును చెల్లించిన భక్తులు ఈ పుష్పపల్లకి ఉత్సవంలో పాల్గొనవచ్చును. ఈ సేవను చేయించినా, లేదా పుష్ప పల్లకిని దర్శించినా పూర్వజన్మ వాసనలన్నీ నశించి, శాంతి ఏర్పడుతుంది.

పవిత్రోత్సవాలు

వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రీకులవల్ల సిబ్బందివల్ల తెలిసీ, తెలియక ఇలాంటి దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు తెలిసీ, తెలియక జరిగే దోషాల పరిహారణార్థం జరిగే పవిత్ర కార్యక్రమమే "పవిత్రోత్సవం". ఈ పవిత్రోత్సవాలు కేవలం ఆలయశుద్ధి, పుణ్యాహవాచనం లాంటి కార్యక్రమాలు మాత్రం కావు. సంప్రోక్షణకంటె భిన్నమయిన క్రియాకలాపంతో కూడినదే ఈ పవిత్రోత్సవం.

పవిత్రోత్సవాలు తిరుమలలో 15-16 శతాబ్దాల వరకు జరుగుతున్నట్లు దాఖలాలున్నాయి. అర్ధాంతరంగా నిలిచిపోయిన ఈ ఉత్సవాలు 1962 నుంచి దేవస్థానం ఉద్ధరించి నిర్వహిస్తున్నది. ఇది మూడురోజుల కార్యక్రమం.

ప్రతి సంవత్సరం శ్రావణ శుద్ధ దశమి ఏకాదశి ద్వాదశి రోజుల్లో కల్యాణ మండపంలో జరుగుతున్నది.

మొదటిరోజు పవిత్రాల ప్రతిష్ట, హోమాలు, దేవేరులతో శ్రీమలయప్ప స్వామికి అభిషేకాలు జరుగుతాయి. రెండవరోజు ఆలయాలలో ఆలయ పరిసరాలలోను ఉన్న మూర్తులకు పవిత్రాల సమర్పణ జరుగుతుంది. మూడవరోజు పూర్ణాహుతి. మూడు రోజులూ సాయంత్రంపూజ తర్వాత శ్రీమలపయప్పస్వామి ఊరేగింపబడుతారు.

ఆర్జిత రుసుమును చెల్లించి భక్తులు ఈ సేవలో పాల్గొనవచ్చు. ఈ సేవల్లో పాల్గొన్న భక్తులకు వారి వంశంలో ఎవరైనాసరే, తెలిసికాని, తెలియకకాని చేసిన దేవతాపరాధాలు తొలగిపోతాయి. తద్వారా సుఖశాంతులు కలుగుతాయి.

శ్రీకృష్ణావతారం


డా॥ కె.బి.రాజేంద్రప్రసాద్, విజయవాడ, 7799300342

శ్రీహరి అపూర్వమైన పరిపూర్ణావతారం శ్రీకృష్ణావతారం. దైవం మానుషరూపంలో మహోన్నతం మరియు మహిమోన్నతమైన మనుగడకు శ్రీకారం చుట్టిన శుభసన్నివేశం. అవతారం కేవలం భౌతికమైన దేహపు మూర్తిమత్వమేకాదు. జాతికి స్ఫూర్తిని, జీవనానికి దీప్తిని, నాగరికతకు ఖ్యాతిని ప్రసాదించి, ప్రపంచ మానవాళి నవోదయానికి, జీవకోటి అభ్యుదయానికి, ఉషోదయపు కాంతి రేఖలను ప్రసరింపఁజేసిన దివ్యమంగళ స్వరూపం, శ్రీకృష్ణుడు. సుజ్ఞానతేజపు ముగ్ధమోహనమూర్తి. మానవ సమాజ సంస్కర్త; విశ్వమానవాళి వేదనల పరిష్కర్త. మొత్తంగా ప్రపంచానికి సార్వజనీనం, సార్వకాలికం అయిన ఆధ్యాత్మిక జ్ఞాన సంపదను, యోగవిద్యారహస్యాలను అందించిన అక్షర పరబ్రహ్మ, ఆదిఆచార్యుడు శ్రీకృష్ణ పరమాత్మ.

స్వామి జననం

"శ్రావణమేచకాష్టమి నిశావధ్యంబునం ప్రస్ఫురద్గ్రహముల్ స్వోచ్ఛ గృహంబులందుండ" దేవకీదేవి శ్రీకృష్ణుని కన్నదట. దక్షిణాయనం, వర్షఋతువు, శ్రావణ మాసం, కృష్ణపక్షం, అష్టమితిథి, అర్థరాత్రి రోహిణీ నక్షత్రంలో వృషభ లగ్నమందు స్వామి జననం జరిగింది. మధురలో కంసుని చెరసాలలో పుట్టాడు. కన్నయ్య కంసుని చెల్లెలు దేవకీదేవికి జన్మించాడు. పరమయోగుల జననం అర్ధరాత్రి జరగడం మనభారతీయ సంప్రదాయమే. దేవకీ అష్టమగర్భం, అష్టమి తిథి మొత్తానికి 8 అంకెతో స్వామికి ఓ మధురానుబంధం ప్రకృతిమాత కల్పించినట్లు తెలుస్తోంది. ఈ శ్రావణమేచకాష్టమినే శ్రీకృష్ణజయంతిగను, స్వామి గోకులంలో చేరడం వలన గోకులాష్టమిగను పిలవడం జరిగింది. ధర్మనిర్వహణారంభ ధురీణునిగ, ఉన్మత్తదైత్య సంహారిగ స్వామి జననాన్ని ఎర్రన పోతనాదికవులు వక్కాణించడం గమనార్హం. ధర్మరక్షణకు, భూమాత భారాన్ని తగ్గించడానికి, రాక్షససంహారం చేయడానికి స్వామి అవతారం నిర్దేశించబడింది.

సెప్టెంబరు 6 శ్రీకృష్ణజన్మాష్టమి



అందుకే భూమాత పులకరించింది. ప్రకృతిమాత పలుకరించింది. మౌనులు కనులు చికిలించి ఆశతో చూచారు. గోకులం కేరింతలు గొట్టింది. గోపికలలో అవ్యక్తమధురమైన గిలిగింతలు కల్గాయి. విశ్వశ్రేయస్సుకు మొత్తంగా చక్కిలగింత కల్గింది. విశ్వం నవచైతన్య దీప్తిని సంతరించుకొంది.

స్వామి బాల్యం

బాలకృష్ణుని బాల్యం ఆపాత మధురం ఆలోచనామృతం కూడా. ఎఱ్రన, పోతన, లీలాశుకుడు మొదలగువారు సుమధురంగా బాల్య ఘట్టాలను వర్ణించారు. సృష్టిస్థితిలయలకు మూలమైన పరమాత్మ మానవశరీరంలో గోకులంలో గోపబాలుర మధ్య విహరించడం వారి సుకృతం. బాల్యం నుండే స్వామి లక్ష్యసాధనకు పూనుకోవడం మరొకవిశేషం. శకటాసురుడు, పూతనవంటి రాక్షసులను సంహరించడం, కాళీయుని మర్దించడం అందులో భాగాలే. అలాగే నలకూబర, మణిగ్రీవులు శాపగ్రస్తులై మద్దిచెట్లుగా జీవితాన్ని ఈడ్చుతున్న గంధర్వులకు శాపవిమోచన గావించాడు. పాలమీగడలు, వెన్న విచ్చలవిడిగా అందంగా దొంగిలించి ఆనందాన్ని కల్గించాడు. వెన్నమీగడలు సుజ్ఞాన ప్రతీకలు. స్వామి జ్ఞానయోగి అనడానికి ఇంకా నిదర్శనం అవసరం లేదు. కనుక దుష్టశిక్షణ, శిష్టరక్షణ బాల్యం నుండి స్వామి సాగించాడు. జీవులతో దేవునిసహజీవనం హితానికి, ఋతానికి ఉపకరించడం విశేషం.



శ్రీకృష్ణాష్టమి



శ్రీకృష్ణాష్టమి రోజు రాత్రి తోమాల సేవ అనంతరం బంగారు వాకిలి వద్ద శ్రీకృష్ణస్వామికి తిరుమంజనం జరుగుతుంది. అదే సమయంలో మరొక పీఠంపై శ్రీదేవి, భూదేవి సమేత ఉగ్రశ్రీనివాసమూర్తిని వేంచేపు చేసి ద్వాదశ తిరువారాధన చేస్తారు. ఈ అభిషేకాలు ఏకాంతంగా నిర్వహిస్తారు. పిదప ఉగ్రశ్రీనివాసమూర్తిని ఆనంద నిలయంలోనికి వేంచేపు చెయ్యగా శ్రీకృష్ణస్వామికి ఆస్థానం జరుగుతుంది. శయనించిన బాలకృష్ణుని రూపంలో వున్నస్వామికి నివేదనలు జరిగిన తర్వాత అక్షతారోపణం జరుగుతుంది.

పిదప శ్రీమద్భాగవతంలోని శ్రీకృష్ణావతార ఘట్టం పురాణపఠనం జరుగుతుంది. హారతితో ఆస్థానం పూర్తి అవుతుంది.

మరునాడు తెల్లవారు ఝామున బాలకృష్ణుని ఊరేగిస్తూ బాలకృష్ణునికి తైలకాపు చేసిన నూనెను భక్తులకు పంచుతారు. భక్తులు ఆ నూనెను తలలకు అంటుకొని మంగళస్నానాలు చేస్తారు.

పిదప ఆ మధ్యాహ్నం శ్రీమలయప్ప స్వామితోపాటు మరొక పల్లకిపై వెన్నముద్ద కృష్ణుడు తిరుమల వీధుల్లో ఊరేగుతుండగా ఉట్లఉత్సవం జరుగుతుంది. ఉట్లు కొట్టడమనే వేడుక తిరుమలలో ఘనంగా జరుగుతుంది. శ్రీవారు ఆలయంలో ప్రవేశించడంతో కృష్ణాష్టమి వేడుకలు ముగుస్తాయి.

దీపావళి ఆస్థానం



దీపావళి పండుగనాడు బంగారు వాకిలిముందు శ్రీ మలయప్ప స్వామి వారికి ఆస్థానం జరుగుతుంది.

ఆలయంలో యథాకార్య క్రమంగా మొదటిఘంట నివేదన పూర్తి అయిన తర్వాత బంగారు వాకిలి ముందు సర్వభూపాల వాహనంలో శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారిని వేంచేపు చేస్తారు. మరొక పీఠంపై విష్వక్సేనులవారిని వేంచేపు చేసిన తర్వాత ఘనంగా నూతనవస్త్ర సమర్పణ, నివేదనలు జరిగిన తర్వాత అక్షతారోపణ చేస్తారు. చివరగా ఘనంగా హారతులు సమర్పించి తీర్థచందన, శఠారి వితరణతో దీపావళి ఆస్థానం ముగుస్తుంది.

ఆలమందపై మమకారం, వెన్న మీగడల స్వీకారం, గోపబాలురతో చెలికారం, గోపికలతో శృంగారం, కుచేలాది మిత్రులకు ఉపకారం, తపోయజ్ఞాలకు సహకారం, రక్కసి మూకపై హుంకారం మొత్తంగా మానవప్రకృతిలో గల వికారాలను తొలగించడమేస్వామి లక్ష్యం. అందుకు సాక్ష్యమే వారి బాల్యక్రీడలు, రాసలీలలును.

మధురభక్తి

శ్రీకృష్ణస్వామి జీవితచరిత్రలో మధురభక్తి ఒక మనోహరమైన సన్నివేశం. అచ్యుతుడు, అక్షర పరబ్రహ్మ భువనరక్షణకు, భూతతృప్తికి, భక్తజనహృదయ వాంఛలను



నెరవేర్చడానికి స్వేచ్ఛానురూపంగా అవతారాలను ధరించడం సర్వసాధారణం. కర్మానుగుణంగా జీవాత్మ దేహాన్ని వదలి, కర్మవిహితమైన మరో దేహాన్ని ధరిస్తుంది. పరమాత్మ మాత్రం అనాథలు, అభాగ్యులు, అసహాయులు, అశాంతులను ఓదార్చడానికి వంచకులను, మదమాత్సర్యాదులతో విఱ్ఱవీగువారిని సంహరించడానికి తనకు తానే అవతరించడం జరుగుతోంది. రామావతారంలో అసంఖ్యాకమైన మునులు స్వామి కౌగిలింతను కోరగా, స్వామి అందుకు "కృష్ణావతారం వరకు ఆగుమ" ని సెలవిచ్చారు. ఫలితంగా ఆనాటి మునులు ఈ ద్వాపరయుగంలో గోపికలైనారు. ఈ ఆత్మలు యుగం నుండి స్వామి రాకకై ఎదురు చూచాయి. వారే గోపికలు. ఇక స్వామిని విడువకుండా ఆయనే లోకంగా స్వామి చుట్టూ పరిభ్రమించారు. పరమాత్మను నాయకునిగ, భక్తుడు తనను నాయికగా భావించి ఆరాధించడమే మధురభక్తి. ఆత్మ పరమాత్మల కలయికయిది. ఇలాంటి భక్తి భావన శ్రీకృష్ణావతార చరిత్రలో అడుగడుగున దర్శనమిస్తుంది.

స్వామి సంసారం

శ్రీకృష్ణుని కన్నవారు దేవకీ వసుదేవులు. పెంచినవారు యశోదానంద గోపులు. ఈయనకు అగ్రజుడే బలరాముడు సుభద్ర సోదరి. రుక్మిణి, సత్యభామ, జాంబవతి, మిత్రవింద, నాగ్నజితి, కాళింది, భద్ర మరియు లక్షణ అనే అష్టభార్యలున్నారు. ప్రద్యుమ్నాది కుమారులు, అనిరుద్ధుడు మొదలైన మనుమలున్నారు. ఆత్మపరమాత్మల సంబంధ బాంధవ్యానికి ప్రతీకగా, అలౌకిక ప్రేమ సామ్రాజ్యానికి చిహ్నంగా రాధాదేవి, కృష్ణుని మధురభక్తి తత్త్వంలో ఆరాధించి ప్రేమ మూర్తులుగా పేరొందారు. వీరుగాక నరకుని చెరనుండి విడిపించిన పదునారువేల మంది గోపికలను వివాహమాడి వారి జీవితాలకు మచ్చ లేకుండా సమాద రించడం జరిగింది.

స్వామి ఎవరిని చేరదీసినా, ఎవరికి సన్నిహితంగా మెలగినా లోకహితం కొరకే. లౌకిక జీవనసాఫల్యం కొరకే.

స్వామి ఆకృతి – ఆహార్యం

శ్రీకృష్ణుడు ధవళారుణ పీతవర్ణుడై తొలిరోజులలో కన్పించి క్రమంగా నల్లనివాడు కావడంతో ఈతడు ఇకపై కృష్ణుడనే అన్వర్థనామాన్ని పొందుతాడని వసుదేవుని పురోహితుడు గర్గుడు చెప్తాడు.



''నారాయణుడుం దనసితాసిత కేశయుగమున బలరామ కృష్ణ రూపములదనరి'' అని పోతనగారు వివరించారు. అలాగే ''నల్లనివాడు, పద్మనయనమ్ములవాడు, దయారసాన్ని చిందించేవాడు, మౌళిపరిసర్పితనెమలి పింఛంవాడు, కస్తూరితిలకాన్ని నుదుట ధరించేవాడు. కౌస్తుభవక్షుడు నాసికన నవమౌక్తికాన్ని, చేతులకు కంకణాలను, కరమునందు వేణువును ధరించి హరి చందనాన్ని ఒడలుకు సంతరించు కోవడాన్ని కవులు వర్ణించారు. అలాగే భీష్ముని సంస్తుతిలో ఉదయభాస్కరు ప్రభల్లో వెల్గొందు పట్టువస్త్రాన్ని ధరించే వాడని తెలుస్తోంది. కంఠంలో ముత్యాల హారం ముచ్చటగ కన్పిస్తుండడం కూడా గమనార్హం. అందం, అలంకారం, ఆహార్యం అన్నీ సుందరమే. అసలు స్వామికి అందగించని నగలే లేవంటారు. దర్శనాన్నిబట్టే దైవం గదా! శంఖం, చక్రం, గద, ఖడ్గం మొదలైనవి స్వామి ఆయుధాలుగ కూడా స్పష్ట పడుతున్నాయి. అయితే అన్నింటిలో స్వామికి ప్రీతిపాత్రమైంది వెదురువేణువు, సుదర్శన చక్రం. ఆత్మలను ఆత్మీయతతో దరి చేర్చుకొన్నది వేణువు. వైరంతో, వైరభక్తికి ప్రతిఫలంగా ఉన్నత రాక్షసాత్మలను దరిచేర్చుకొన్నది సుదర్శనచక్రం కావడం విశేషం.

స్వామి జీవితం

శ్రీకృష్ణ పరమాత్మ జీవితం స్పష్టంగా మూడుదశలలో కన్పిస్తోంది. దుష్టశిక్షణ శిష్టరక్షణలు ఒకభాగం. పూతనాది రాక్షస సంహారం. గజేంద్రుడు, ప్రహ్లాదుడు మొదలగువారి సంరక్షణా ప్రక్రియలు మొదలైనవి ''సమత్వం యోగముచ్యతే" ఆత్మపరమాత్మల కలయిక కూడా ఒక యోగమే. అవే రాసలీలలు. గోపికలతో విహారం. రాధాకృష్ణుల ప్రణయం. వివాహాలు మొదలైనవి రెండవభాగం. మూడవభాగమంతా పాండవులతో ముడివేసుకుని సాగిన జీవితం. ఈ భారతకథ అంతా ధర్మరక్షణకై పాటుపడడం, ధర్మ సంస్థాపనకు నడుంకట్టడం, ధర్మయుద్ధం మిషగా భగవద్గీతను ప్రపంచానికి అందించాడు. "గీత అనగా గానం. గానానికి మూలం ఆనందం. ఈ బ్రహ్మానందమే గీతాలక్ష్యం అని ఆర్యోక్తి. శోకరాహిత్యం సుజ్ఞానానంద

పుష్పయాగం



ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల అనంతరం కార్తీకమాసంలో శ్రవణ నక్షత్రం రోజున శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీమలయప్ప స్వామివారికి "పుష్పయాగం" జరుగుతుంది. క్రీ.శ.15 వ శతాబ్దం నాటికే తిరుమలలో జరుగుతూ, అర్థాంతరంగా నిలిచిపోయిన ఈ పుష్పయాగాన్ని క్రీ.శ. 1980 నవంబరు 14 నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం పునరుద్ధరించి నిర్వహిస్తున్నది.

పుష్పయాగం జరిగే రోజు యథాక్రమంగా రెండు అర్చనలు రెండు నివేదనలు పూర్తి అయిన తర్వాత శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీమలయప్పస్వామి కల్యాణమండపానికి వేంచేస్తారు. హోమాలు, స్నపన తిరుమంజనాదులు నిర్వహిస్తారు. పిదప ఆ మధ్యాహ్నం శ్రీస్వామివారికి వివిధ రకాలయిన పుష్పాలతో పుష్పార్చన జరుగుతుంది. ఈ పుష్పాలు శ్రీవారి హృదయం వరకు రాగానే వీటిని తొలగిస్తారు. మళ్లీ పుష్పార్చన జరుగుతుంది. ఇలా 20 మార్లు జరుగుతుంది. పిదప ఘనంగా హారతి సమర్పిస్తారు.

ఆర్జిత రుసుమును చెల్లించిన భక్తులు కూడ ఈ పుష్పయాగంలో పాల్గొనవచ్చు. పుష్పయాగంలో పాల్గొన్న భక్తులకు పూర్వజన్మల వాసనలు తొలగడమేగాక,సర్వరోగాలు నశిస్తాయి. తద్వారా సుఖశాంతులతో ప్రశాంతంగా జీవనం సాగుతుంది.

ధనుర్మాసం-తిరుప్పావై



తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ఏడాది పొడవునా తెల్లవారుజామున "సుప్రభాతసేవ" జరుగుతుంది. కాని ధనుర్మాసంలో ఒక్కనెలపాటు మాత్రం సుప్రభాతానికి బదులుగా "తిరుప్పావై" పఠనం జరుగుతుంది.

గోదాదేవి తాను ద్వాపర యుగం నాటి గోపికగా భావించి పాడిన 30 పాశురాలను రోజుకొకటి వంతున గానం చేస్తూ విన్పిస్తారు. ఈ సందర్భంలో భోగశ్రీనివాసమూర్తికి కాక వెన్నముద్ద కృష్ణునికి ఏకాంతసేవ జరుగుతుంది. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

ఈ ధనుర్మాసంలో శ్రీవేంకటేశ్వర స్వామి వారి సహస్రనామార్చనలో తులసికి బదులుగా "బిల్వదళాల్ని" ఉపయోగిస్తారు.

గోదా పరిణయోత్సవం

ధనుర్మాసంలో చివరిరోజున కనుమ పండుగనాడు శ్రీస్వామివారి వక్షఃస్థల లక్ష్మిని గోదాదేవిగా భావించి గోదాపరిణయోత్సవం నిర్వహిస్తారు. ఆ రోజు తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలోని (ఆండాళ్) గోదాదేవి ధరించిన పూలమాలను తిరుమలకు తీసికొని వచ్చి శ్రీ స్వామివారికి ధరింపజేస్తారు.

ప్రాప్తిని కల్గించడమే గీతాచార్యుల లక్ష్యం. ఇలా స్వామి ప్రతిమాటలో, ప్రతిచేతలో, ప్రతి అడుగులోను పాపాలను లోపాలను, శాపాలను, కోపాలను తుదముట్టించి, సుజనులను, భక్తులను, ధర్మపరులను కాపాడి, భక్తిజ్ఞాన వైరాగ్యపరమైన యోగరహస్యాలను బోధించి, ధర్మరక్షణకు ధర్మసంస్థాపనకు మార్గాన్ని సుగమం చేయడం జరిగిందనవచ్చు.

శ్రీకృష్ణావతారలక్ష్యం

స్వామి అవతార లక్ష్యాలను కవులు, పండితులు స్పష్టంగా వివరించారు.



అలాగే గీతాబోధను గావించే సన్నివేశంలో స్వామియే తనంతట తాను వివరించడం కూడా జరిగింది. "రాక్షసాంశాలతో బుట్టిన కొందరు రాజులు అధర్మపరులై, కామక్రోధ మోహమదమాత్సర్యాలతో ప్రవర్తిస్తూ, పాప పంకిలమైన దారులవెంట పరుగులెత్తు తున్నారు. ఆ పాపభారాన్ని భూమాత భరించలేకున్నది. కనుక భూభారం తగ్గించడానికి, ఆత్మప్రభావాన్ని దెల్పడానికి శ్రీహరి గోవిందునిగ అవతరించా" డని పోతనగారు, "ధర్మనిర్వహణారంభమునకు, దైత్యసంహారమునకు" హరి అవతరించాడని ఎర్రనగారును సెలవిచ్చారు. "అనయమును భువనరక్షణకై స్వేచ్ఛానురూపమున" స్వామి అవతరిస్తున్నట్లును కవులు వక్కాణించారు. అయితే

శ్లో॥ యదా యదా హి ధర్మస్య
గ్లాని ర్భవతి భారత
అభ్యుత్థాన మధర్మస్య
తదాత్మానం సృజామ్యహమ్

(భగవద్గీత 4-7)

పరిత్రాణాయ సాధూనాం
వినాశాయ చ దుష్కృతామ్
ధర్మ సంస్థాపనార్థాయ
సంభవామి యుగే యుగే

(భగవద్గీత 4-8)

"ధర్మగ్లాని ఏర్పడినప్పుడు, అధర్మం పెచ్చరిల్లినప్పుడు నన్ను నేను అనగా నా అంతగా నేనే అవతరిస్తున్నాను" సజ్జన సంరక్షణ, దుర్జన సంహారం, ధర్మ సంస్థాపన ధ్యేయంగా ప్రతియుగంలోను స్వామి ఏదో ఒక రూపంలో అవతరిస్తున్నట్లు పేర్కొన్నారు.

నిజానికి మంచికి ప్రాణం, వంచనకు విషం, మొత్తంగా విశ్వకల్యాణం శ్రీకృష్ణావతారలక్ష్యం. అంతేకాదు సర్వమానవ సామ్యవాదం ఆయన సిద్ధాంతం. జీవుడు, దేవుడు, జ్ఞానం, యోగం, కర్మ, కర్మఫలితం మొదలగువాని వైశిష్ట్య ప్రబోధం స్వామి ఆశ్రయం. భగవద్గీత సకల ప్రపంచమానవాళి హితవును కోరియిచ్చిన జీవన సందేశం.

గీతలో స్వామి “సమ” శబ్దాన్ని అనేకసార్లు ప్రయోగించారు. విషాదం నుండి విచారానికి, విచారం నుండి జ్ఞానానికి, జ్ఞానం నుండి స్వధర్మాచరణకు, ధర్మాచరణ నుండి కర్తవ్యానికి తద్వారా జీవితత్త్వం, జీవన విధానం, దైవశక్తి, దైవంతో తాదాత్మ్యత మొదలైన అనేక అంశాలను స్వామినిర్ద్వంద్వంగా వివరించారు. మానవునిగ భూమిమీద కాలు మోపడమే కర్మ చేయడానికి, కర్మఫలితాన్ని అనుభవించడానికి. అది దేవుడైనా జీవుడైనా తప్పించుకోలేని విధివైచిత్రి. ప్రకృతిశక్తి ప్రేరణతో ఆ అక్షర పరబ్రహ్మ మానుష రూపంలో శ్రీకృష్ణునిగ అవతరించడం – సామాజికజీవనయానం సాగించడం – విశ్వశ్రేయస్సుకోసం, విశ్వమానవాళిని కర్తవ్యోన్ముఖులుగా చేయడం – ధర్మసంస్థాపనతో దేహచాలనా వృత్తికి స్వస్తి చెప్పడం లక్ష్యంగా కృష్ణావతారం సాగింది.

విశ్వరూప సందర్శనం

శ్రీకృష్ణ పరమాత్మ ముఖ్యంగా రెండుమార్లు విశ్వరూప సందర్శనాభాగ్యం కల్గించారు. మొదటిసారి పెంచినతల్లి యశోదమ్మ” నాయనా! మన్ను తిన్నావా? ఏది నోరు చూపు” మని అడుగగా స్వామి నోరు తెరిచాడు!! మహాశ్చర్యంగా నోట అజాండంబు ప్రజ్జ్వరిల్లి” కన్పించగనే ఆ తల్లి “కలయా? వైష్ణవమాయయా” అంటూ నిశ్చేష్టురాలైంది. అలాగే కురుక్షేత్ర మహా సంగ్రామకాలంలో ఉభయసేనల మధ్య పార్థుడు విషాదానికి లోనైనప్పుడు



